# తానా పత్రిక


**Telugu Association of North America**

❖ Volume - 32 ❖ Issue - 6 ❖ August 2025




OWN AN

# AWARD-WINNING FRANCHISE




Entrepreneur
45TH ANNUAL
FRANCHISE 500
TOP LOW-COST
2024

With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.



bestbrains
LEARNING CENTERS

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


Volume-32 Issue-6
August 2025



*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com



The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Naren Kodali**
703-371-5029; president@tana.org

*Executive Vice President*
**Srinivas Lavu**
(770) 329-5642; evp@tana.org

*Immediate Past President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; pastpresident@tana.org

*Secretary*
**Sunil Pantra**
(248) 469-2349; secretary@tana.org

*Treasurer*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; treasurer@tana.oerg

*Joint Secretary*
**Lokesh Konidala**
(469) 585-9064; jointsecretary@tana.org

*Joint Treasurer*
**Rajesh Yarlagadda**
(919) 523-3028; jointtreasurer@tana.org

*Community Services Coordinator*
**Sai Bollineni**
(551) 689-1841; communityservice@tana.org

*Cultural Services Coordinator*
**Saisudha Paladugu**
(703) 282-7308; culturalservice@tana.org

*Women Services Coordinator*
**Sohini Ayinala**
(678) 720-8423; women@tana.org

*Special Projects Coordinator*
**Nagamalleswara Panchumarthy**
(60) 372-41437; specialprojects@tana.org

*International Coordinator*
**Krishna Prasad Sompally**
(617) 515-5149; internationalcoordinator@tana.org

*Sports Coordinator*
**Siva Linga Prasad Chava**
(240) 821-4255; sportscoordinator@tana.org

*Health Services Coordinator*
**Madhuri Yeluri**
980-322-5177; healthservices@tana.org

*Benefits Coordinator*
**Venkateswara Rao Singu**
(314) 680-8649; benefitscoordinator@tana.org

*Media Coordinator*
**Paramesh Devineni**
(860) 593-798; mediacoordinator@tana.org

*NRI Students Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org

*Social Welfare Coordinator*
**Suneel Devarapalli**
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

*Youth Coordinator*
**Srinivasa Rao Cherukuri**
(732) 331-4082; youthcoordinator@tana.org

*Education Coordinator*
**Venkata Rao Adusumalli**
(650) 440-2670; educationcoordinator@tana.org

*Regional Coordinators*

**Sudheer Chand Narepalepu -** New Jersey
**Srinivas Bharthavarapu -** New York
**Phani Kantheti -** Mid Atlantic
**Sudheer Kommi -** Capital
**Ravi Chandra Vadlamudi -** Appalachian
**Ramprasad Chilukuri -** North
**Pradeep Kumar Chandanam -** Ohio Valley
**Ravi Kumar Potla -** South Central
**Satish Kotapati -** DFW
**Hemakumar Gotti -** Southern California
**Mounika Manikonda -** New England
**Shekar Kollu -** Southeast
**Rama Krishna Vankina -** North Central
**Sudheer Unnam -** North West
**Sriram Sunkari -** North West




ముఖచిత్రం చిత్రకారుడు
బాలభక్తరాజు


రేపల్లెలో తానా ఫౌండేషన్ అన్నదానం
18





తానా మిడ్ అట్లాంటిక్ చెస్ టోర్నమెంట్
22

డాలస్‌లో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ
26





తానా గోరింటాకు పండుగ
30

వంశీ
పొలమారిన జ్ఞాపకాలు
పాపికొండల మీద మంటలు
48




# ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
రైతు కోసం తానా ... 14
Food Distribution in Ananthpur ... 17
తానా మిడ్ అట్లాంటిక్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా ఇంటర్న్‌షిప్ ప్రారంభం ... 20
TAANA Backpack Program in DFW ... 29
తానా పాఠశాల ... 32
Viswa Gurukulam) ... 33
TANA Sakatam in California Parade ... 34
తానా-మంచిపుస్తకం బాలల పుస్తకాల ఆవిష్కరణ ... 36
కథ - ధనలక్ష్మి
- శ్రీరమణ ... 38
కవిత - చిరిగిన దుప్పటి కింద చుక్కలపందిరి
- యార్లగడ్డ రాఘవేంద్రరావు ... 47
జ్ఞాపకాలు
ప్రేమంటే...???
- ఎ. జగన్నాథ శర్మ ... 56
కథ - వైకుంఠపాళి
- మధు పెమ్మరాజు ... 60
సినిమా - సీక్వెల్సా... కాసేపు ఆగు...
- జలపతి & శ్రీ అట్లూరి ... 68



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకి, తానా కార్యవర్గానికి అందరికీ నమస్కారం!

పండగల సీజన్ మొదలయింది.

వినాయకచవితితో ప్రారంభమైన పండుగలు మళ్లీ కొత్త సంవత్సరం వచ్చేదాకా కొనసాగుతూనే ఉంటాయి. వీటిల్లో ఇటు అమెరికా పండుగలు, అటు మన తెలుగు పండుగలు మనకు నిత్యం మన సంస్కృతుల భిన్నత్వాన్ని గుర్తు చేస్తూనే ఉంటాయి. ఈనెల భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకున్నాము. పొరుగుదేశంతో ఘర్షణ తర్వాత జరుపుకొన్న మొదటి స్వాతంత్ర్య దినోత్సవం కావడంతో స్వాతంత్ర్య దినోత్సవ పెరేడ్‌లో మన సైనిక ఆయుధ పాటవాన్ని ప్రపంచానికి చాటిచెప్పాము.

ఏ పండుగయినా జీవన సంస్కృతిలో భాగం. అమెరికాలో ఉన్న మనకి రెండు సంస్కృతులతోనూ సంబంధం ఉండటంతో రెండు దేశాల పండుగలను ఘనంగానే జరుపుకుంటాం.

తానా భారతదేశంలో నిర్వహించే వివిధ సాహితీ, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతూనే ఉన్నాయి. దాంట్లో భాగంగానే గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న బాల సాహిత్య పోటీల బహుమతుల ప్రదానం, పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాదులో ఘనంగా జరిగింది.

తానా సభ్యులకు, తానాపత్రిక పాఠకులకు, కార్యకర్తలకు పత్రిక తరపున వినాయకచవితి శుభాకాంక్షలు, భారత స్వాతంత్ర్యదినోత్సవ అభినందనలు.

రాబోయే పండుగలకు స్వాగతం పలుకుదాం!

ధన్యవాదాలతో...

సాయి బ్రహ్మానందం గొర్తి

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA Member Benefits








## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:**
Corporate Account# 7901-4243-4
Upto 60% off

**Mattress Firm:**Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634
15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt

**సమరయోధుల పోరాటబలం... అమరవీరుల త్యాగఫలం...**
**బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం... మన స్వాతంత్ర్య దినోత్సవం!**
**సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకొని**
**భరతజాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజు**
**అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!!**



# TANA EXECUTIVE COMMITTEE - 2025-2027



**Naren Kodali**
*President*



**Srinivas Lavu**
*Executive Vice President*



**Niranjan Srungavarapu**
*Past President*



**Sunil Pantra**
*Secretary*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*



**Lokesh Konidala**
*Joint Secretary*



**Rajesh Yarlagadda**
*Joint Treasurer*



**Sai Bollineni**
*Community Service Coordinator*



**Saisudha Paladugu**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Special Projects Coordinator*



**Krishna Prasad Sompally**
*International Coordinator*



**Sivalinga Prasad Chava**
*Sports Coordinator*



**Madhuri Yeluri**
*Health Services Coordinator*



**Venkateswara Rao Singu**
*Benefits Coordinator*



**Paramesh Devineni**
*Media Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*NRI Students Coordinator*



**Suneel Devarapalli**
*Social Welfare Coordinator*



**Srinivasa Rao Cherukuri**
*Youth Coordinator*



**Venkata Rao Adusumalli**
*Education Coordinator*

# REGIONAL COORDINATORS



**Sudheer Chand Narepalepu**
*New Jersey*



**Srinivas Bharthavarapu**
*New York*



**Phani Kantheti**
*Mid Atlantic*



**Sudheer Kommi**
*Capital*



**Ravi Chandra Vadlamudi**
*Appalachian*



**Ramprasad Chilukuri**
*North*



**Pradeep Kumar Chandanam**
*Ohio Valley*



**Ravi Kumar Potla**
*South Central*



**Satish Kotapati**
*DFW*



**Hemakumar Gotti**
*Southern California*



**Mounika Manikonda**
*New England*



**Shekar Kollu**
*South East*



**Ramakrishna Vankina**
*North Central*



**Sudheer Unnam**
*North West*



**Sriram Sunkari**
*North West*

# TANA BOARD OF DIRECTORS - 2025-2027



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Anil. C. Uppalapati**
*Director*



**Bharath Maddineni**
*Director*



**Janardhan Nimmalapudi**
*Director*



**Venkat Koganti**
*Director*



**Naren Kodali**
*President*
*Ex Officio Member*



**Niranjan Srungavarapu**
*Past President, EC*
*Ex Officio Member*



**Srinivas Lavu**
*Executive Vice President, EC*
*Ex-Officio Member*



**Sunil Pantra**
*Secretary*
*Ex Officio Member*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*
*Ex Officio Member*

# TANA FOUNDATION 2025-2027



**Ramakrishna Chowdary Allu**
*Foundation Trustee*



**Bhakta Balla**
*Foundation Trustee*



**Srinivasa Kukatla**
*Foundation Trustee*



**Raja Surapaneni**
*Foundation Trustee*



**Naren Kodali**
*President (Ex-Officio)*



**Srinivas Yenduri**
*Foundation Trustee*



**Suresh Puttagunta**
*Foundation Trustee*



**Sridhar Gottipati**
*Foundation Trustee*



**Srinivas Chand Gorrepati**
*Foundation Trustee*



**Dr. Prasad Nalluri**
*Foundation Trustee*



**Sreekanth Doddapaneni**
*Foundation Trustee*



**Kiran Duggirala**
*Foundation Trustee*



**Trilok Kantheti**
*Foundation Trustee*



**Sateesh Kommana**
*Foundation Trustee*



**Tagore Mallineni**
*Foundation Trustee*



**Devendra R Lavu**
*Foundation Trustee*



**Satish Meka**
*Foundation Trustee*



**Srinivas Oruganti**
*Foundation Trustee*



**Madhukara B. Yarlagadda**
*Foundation Trustee*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*
**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

Tana TeamSquare

# 5K

## WALK / RUN CHARLOTTE

**FOR ALL AGES**




## Location

Frank Liske Park4001 Stough Road Concord, NC 28027

**Registration link : TBD**


**Dr. NAREN KODALI** President | **LAVU SRINIVAS** Evp | **NANI VADLAMUDI** TANA APPALACHIAN RR

**KIRAN KOTTAPALLI** TEAM SQUARE CHAIR | **NAGA PANCHUMARTHI** SPECIAL PROJECTS COORDINATOR

**TAGORE MALLINENI** FOUNDATION TRUSTEE | **CHANDHU GORREPATI** FOUNDATION TRUSTEE | **MADHURI YELURI** HELATH SERVICES COORDINATOR

NAVEEN APPALANENI | ANNE RAMANA

# రైతుకోసం తానా

విత్తనం మొలకెత్తాలి...
చేనులో కలుపు పీకాలి...
పంటకు పట్టిన చీడను వదిలించాలి...
అకాల వర్షాలను తట్టుకోవాలి...
ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...
సమాజానికి ఆహారం పెట్టాలి...
తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.
రండి...
'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...
కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC. TANA Our Youth are Our Heritage Est:1977 www.tana.org
రైతుకోసం
తానా
SCAN FOR DONATION
SUPPORT FARMERS WITH COST-EFFECTIVE, EASY-TO-USE LIGHTWEIGHT SPRAYERS AND PROTECTIVE KITS THAT ENHANCE CROP PRODUCTIVITY AND ENSURE THEIR HEALTH AND SAFETY.
PER EACH POWER SPRAYER WITH PROTECTIVE KIT
$100
MASK
GLOVES,
GOGGLES
TORCH LIGHT
UMBRELLA
Donate: https://tana.org/donation/tana/80
RAJA KASUKURTHI TANA Secretary Project Coordinator
RAMANA ANNE Rythu Kosam Chair (704) 245-3891
Dr. JANAIAH KOTA, Ph.D Rythu Kosam Advisor (614) 499-7733
ANIL YALAMANCHILI Rythu Kosam Advisor (216) 256-3821
VENKAT KOSARAJU Rythu Kosam Co-Chair (614) 535-7129
PRASAD KOLLI Rythu Kosam Co-Chair (402) 807-6162
VEERALENIN THULLURI Rythu Kosam Co-Chair (708) 528-9446
PREM KONDREDDI Rythu Kosam Co-Chair (201) 286-7760
SRINIVAS CHOWDARY YALAMANCHI Rythu Kosam Co-Chair (302) 753-4886
SUDHAKAR BODDU Rythu Kosam Co-Chair (770) 330-0827

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా

# TARPAULINS



SCAN FOR DONATION

PER EACH TARPAULIN: $25

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."





**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# TANA FOUNDATION

*"To Share, To Care and to Serve the Needy"*

# Food Distribution in Anantapur

Under the leadership of Dr. Naren Kodali, TANA Foundation successfully conducted Food Distribution program at Government Hospital Anantapur.

We provided nutritious breakfast, lunch, and dinner to 1,100 patients and their families in need.

This heartwarming gesture brought comfort and relief to many vulnerable individuals during their time of medical hardship. The dedicated volunteers, including few leaders who graciously






participated, demonstrated the true spirit of service and community support.

The TANA Foundation continues its mission of extending a helping hand to those facing challenges, embodying the belief that acts of kindness create ripples of positive change throughout our communities.

We extend our sincere gratitude to all volunteers who made this noble endeavor possible.






# రేపల్లెలో తానా ఫౌండేషన్ అన్నదానం

తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న కమ్యూనిటీ సేవా కార్యక్రమాల్లో భాగంగా రేపల్లెలో మూడురోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద ఉన్న పేదలకోసం 'అన్నపూర్ణ' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టింది తానా ఫౌండేషన్. ఈ కార్యక్రమం కింద ఆసుపత్రుల్లోని పేషంట్లకోసం వచ్చిన సహాయకులకు ఆపన్నహస్తం అందించడంతోపాటు అన్నపూర్ణ కార్యక్రమం ద్వారా భోజనాన్ని అందిస్తోంది.

తానా ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు శశికాంత్ వల్లేపల్లి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని ఇటీవల రేపల్లెలో నిర్వహించారు. ఈ సందర్భంగా తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి మాట్లాడుతూ, తానా తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తోంది. అన్నీ దానాల్లో కన్నా అన్నదానం మిన్న అన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అన్నపూర్ణ పేరుతో పేదలకు అన్నదానం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చంద్రశేఖర్ కంతేటి టీమ్‌కు, తానా ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్, అమెరికన్ స్కూల్ కమిటీ సభ్యులు కృష్ణప్రసాద్ సోంపల్లికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తూనే



ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తానా ఎగ్జిక్యూటివ్ కమిటీ వారికి, తానా బోర్డు అఫ్ డైరెక్టర్స్‌కి, తానా ఫౌండేషన్ ట్రస్టీ శాగూర్ మల్లినేని, తానా స్పెషల్ ప్రాజెక్ట్స్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తికి ధన్యవాదాలు తెలిపారు.









# తానా మిడ్ అట్లాంటిక్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా ఇంటర్న్‌షిప్ ప్రారంభం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ టీమ్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా మాస్టర్‌మైండ్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించారు. డిజిటల్ మీడియా, కంటెంట్ క్రియేషన్, మార్కెటింగ్, బ్రాండింగ్ మరియు ప్రాజెక్ట్ ప్లానింగ్‌లో ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో మిడ్ అట్లాంటిక్ టీమ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. 4 వారాల ఆన్‌లైన్ ప్రోగ్రామ్ ఆగస్ట్ 1 నుండి 29 వరకు జరుగుతుంది.

తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్ అట్లాంటిక్ తానా రీజినల్ ప్రతినిధి ఫణి కంతేటి, బెనిఫిట్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ వెంకట్ అడుసుమిల్లి, మిడ్ అట్లాంటిక్ తానా కమ్యూనిటీ నాయకులు సతీష్ తుమ్మల తదితరులు ఈ కార్యక్రమం ప్రారంభ సందర్భంగా అమూల్యమైన సందేశాలను ఇవ్వడంతో పాటు ఈ అవకాశాన్ని హైస్కూల్ విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమం నిర్వహణలో తగిన సూచనలు, మార్గదర్శకత్వం చేస్తున్న Gifted Gabber CEO జ్యోత్స్న కేథర్, రించ్‌లకు తానా మిడ్ అట్లాంటిక్ టీమ్ తరపున సతీష్ తుమ్మల, ఫణి కంతేటి ధన్యవాదాలు తెలిపారు.










ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాలను ఫణి కంతేటి వివరిస్తూ, వివిధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించుకోవడంతోపాటు, వీడియోలు, గ్రాఫిక్స్ రూపకల్పన, మార్కెటింగ్ మెళకువలు, బ్రాండింగ్, ప్లానింగ్ వంటి విషయాలను ఈ సోషల్ మీడియా ఇంటర్న్ షిప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఆగస్టు 1, 8, 15, 22, 29 తేదీల్లో ఈ కార్యక్రమం ఉంటుందని, సమయం సాయంత్రం 6 నుంచి 7 వరకు (ఇఎస్‌టి టైమ్) జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలకోసం 610 620 4135 ఫోన్ నెంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన తానా మిడ్-అట్లాంటిక్ బృందానికి, తానా నాయకులకు బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి ధన్యవాదాలు తెలియజేశారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**



# TANA MID-ATLANTIC

# SOCIAL MEDIA INTERNSHIP FOR HIGH SCHOOL

**Date: Friday, August 1 at 6-7 PM EST**

Description :

Social Media Mastermind Internship helps high school students learn digital media, content creation, marketing, and branding. They will plan real projects, create a digital portfolio, and even get placed in companies.

TANA is offering this internship program, encouraging high school and college students to launch their career!

What students will learn:

* Digital Media Skills: How to use different online platforms.
* Content Creation: Making posts, videos, and graphics.
* Marketing Basics: How to promote things online.
* Branding: Building a strong identity for themselves or a business.
* Project Planning: How to plan and run real online campaigns.
* Digital Portfolio: Create a collection of their work.
* Company Placement: Get experience working in real businesses.

| Session Timings: 6PM to 7.30PM EST |
|---|
| Friday, August 1 at 6-7 PM EST |
| Friday, August 8 at 6-7 PM EST |
| Friday, August 15 at 6-7 PM EST |
| Friday, August 22 at 6-7 PM EST |
| Friday, August 29 at 6-7 PM EST |

SCAN ME FOR ONLINE LOCATION

**Registration Link: https://events.tana.org/event/social-media-internship**

**Dr. NAREN KODALI** - President

**RAVI POTLURI** (TANA Board of Director)

**PHANI KANTHETI**
(Mid Atlantic Regional Representative) (610) 620-4135

**VENKAT SINGU**
(TANA Benefits Coordinator)

**JOTHSNA KETHAR**
(CEO, Gifted Gabber) (908) 405-9190

**VENKATA RAO ADUSUMALLI**
Education Coordinator



# విజయవంతంగా తానా మిడ్ అట్లాంటిక్ చెస్ టోర్నమెంట్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం ఆగస్టు 9న ఎక్స్‌టన్‌లోని ట్రీ-బ్రిడ్జెస్ చెస్ క్లబ్‌లో నిర్వహించిన తానా మిడ్-అట్లాంటిక్ చెస్ టోర్నమెంట్ విజయవంతంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతిభా వంతులైన యువ చెస్ ఆటగాళ్లను ఈ టోర్నమెంట్ ఒకేచోట చేర్చింది. యువ ఆటగాళ్లు కనబరిచిన నైపుణ్యం, వ్యూహం, క్రీడాస్ఫూర్తి అందరినీ ఆకట్టు కుంది.

తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి, తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్ర జెంటేటివ్ ఫణి కంతేటి, తానా బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, తానా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివలింగ ప్రసాద్ చావ, తానా కమ్యూనిటీ నాయకులు సతీష్ తుమ్మల, సునీల్ కోగంటి, సతీష్ చుండ్రు ఈ చెస్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులను, నిర్వాహకు లను ఉద్దేశించి మాట్లాడారు. తమ ప్రోత్సాహకరమైన మాటలతో వారిలో స్ఫూర్తిని నింపారు.

ట్రి-బ్రిడ్జెస్ చెస్ క్లబ్ ఈ టోర్నమెంట్ నిర్వహణ లో కీలకపాత్ర పోషించింది. టోర్నమెంట్ డైరెక్టర్ జోషువా ఆండర్సన్, చెస్ ఈవెంట్ కోఆర్డినేటర్ నాయుడమ్మ యలవర్తి టోర్నమెంట్ నిర్వహణను అద్భుతంగా నిర్వహించి ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమానికి గ్రాండ్ స్పాన్సర్‌గా వ్యవహ రించిన ఆస్పైరింగ్ ఈగల్స్ సంస్థ అధినేత ఉదయ్ సుంకరకి తానా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. యువ ఆటగాళ్ల ప్రతిభను ప్రోత్సహిం చేందుకు ఆయన అందించిన సహకారం అభినంద నీయమని పేర్కొంది.

ఒక మంచి కారణం కోసం నిధులు సేకరించ డమే కాకుండా, ఇతరులకు ఆదర్శంగా నిలిచిన రమ్య మాలెంపాటి ఆధ్వర్యంలోని యువ టీమ్ సభ్యులైన లౌక్య పావులూరి, శృతి కోగంటి, మేధా యాగంటి, ప్రణవ్ కంతేటి, మన్వి క్రొత్తపల్లి, వర్షిణి లంకని










Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం



అభినందించారు. వారు తమ సేవల ద్వారా తోటి యువ వాలంటీర్లకు స్ఫూర్తినిచ్చారని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ రిజిస్ట్రేషన్ మరియు ఏర్పాట్లలో సహాయ పడిన ధీరజ్ యలమంచి, వ్యోమ్ క్రొత్తపల్లికి, ఇతర యువ వాలంటీర్లకు తానా మిడ్ అట్లాంటిక్ నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి తానా మిడ్-అట్లాంటిక్ బృందం అవిశ్రాంతంగా శ్రమించింది. సునీల్ కోగంటి, నాయుడమ్మ యలవర్తి, రంజిత్ మామిడి, సురేష్ యలమంచి, కోటి బాబు యాగంటి, చలం పావులూరి, విశ్వనాథ్ కోగంటి, రవితేజ ముత్తు, ప్రసాద్ క్రొత్తపల్లి వంటి వాలంటీర్లు టోర్నమెంట్ ఏర్పాట్ల నుంచి ముగిసేవరకు ప్రతి విషయాన్ని చూసుకుంటూ తమ సమయాన్ని, కృషిని అందించి విజయవంతం చేశారు.

సతీష్ తుమ్మల, ఫణి కంతేటి మరియు మిడ్-అట్లాంటిక్ బృందం ఆటగాళ్లకు, వాలంటీర్లకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. వారి కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి కమ్యూనిటీ కార్యక్రమాలలో పాల్గొనాలని తానా కమ్యూనిటీ స్ఫూర్తి బలాన్ని, యువత నిబద్ధతను ప్రతిబింబించేలా శక్తివంతమైన, ప్రభావ వంతమైన టోర్నమెంట్‌ను నిర్వహించిన మిడ్ అట్లాంటిక్ తానా టీమ్‌ను తానా బోర్డు సభ్యుడు రవి పొట్లూరి అభినందించారు. ఈ ఈవెంట్ కమ్యూనిటీ నాయకుల కృషిని మరోసారి తెలియజేసిందన్నారు.















Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
Est. 1977
www.tana.org


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం



# డాలస్‌లో విద్యార్థులకు స్కూలు బ్యాగ్యుల పంపిణీ

తానా ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కోటపాటి ఆధ్వర్యంలో, తానా అధ్యక్షులు నరేన్ కొడాలి సారథ్యంలో, డల్లాస్‌లో HEB ISDలోని పాఠశాలలో 300 మందికి పైగా పేద విద్యార్థులకు విద్యాసామగ్రి సహాయార్థం స్కూలు బ్యాగులను అందజేశారు. తానా మాజీ అధ్యక్షులు డా. నవనీత కృష్ణ ఆలోచనతో ప్రారంభించిన అమెరికాలోని పేద విద్యార్థులకు బ్యాక్‌ప్యాక్ వితరణ కార్యక్రమం గత రెండు దశాబ్దాలుగా కొనసాగుతోంది. మన తెలుగువారెందరికో అమెరికా జీవనోపాధి కల్పించి, సొంత పౌరులతో సమానంగా మన ఎదుగుదలకు పలు అవకాశాలు కల్పించి, మనకు ఎన్నో అవకాశాలు అందించిన అమెరికాకు సేవ చేయాలనే సంకల్పంతో, ఇక్కడ ఉన్న పేద విద్యార్థులకు తిరిగి ఇవ్వాలనే సదుద్దేశంతో 'తానా' సంస్థ అమెరికా సమాజంతో మమేకమై ఇక్కడ నివసిస్తున్న పేదపిల్లలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నందుకు చాలా ఆనందంగా ఉందని సతీష్ కోటపాటి, తానా కార్యవర్గం బృందం అన్నారు. ఇటువంటి సమాజసేవా కార్యక్రమాలు చేపట్టడానికి సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చిన దాతలు, కార్యకర్తలకు తానా కార్యవర్గ బృందం ధన్యవాదాలు తెలియజేసింది.

ఈ సందర్భంగా డల్లాస్‌లో స్థానిక యూలెస్‌లోని H.E.B పాఠశాలలో 300లకు పైగా స్కూల్ బ్యాగులను అందజేశారు. H.E.B ISD సూపరింటిండెంట్ డా. జో హ్యారింగ్టన్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తానా వారు H.E.B ISD స్కూలు పిల్లలకు అందిస్తున్న సహాయాన్ని అభినందించి, H.E.B ISD ఫ్యామిలీస్ తరుపున ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)కు కృతజ్ఞతలు తెలియజేశారు. డల్లాస్ పరిసర ప్రాంతాల్లో చేపట్టే సమాజ సేవా కార్యక్రమాలను ఇతర స్థానిక సంస్థలతో కలిసి పనిచేసేందుకు తానా ఎల్లప్పుడూ






Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
Clothes CLOSET


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
Clothes CLOSET

కృషి చేస్తుందని, రాబోయే కాలంలో తానా అధ్యక్షులు నరేన్ కొడాలి, తానా కార్యవర్గ బృందం సహకారంతో మరిన్ని మంచి కార్యక్రమాలతో మీముందుకు వస్తామని, అందరు తానా నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.



తానా నిర్వహించిన 'బ్యాక్‌ప్యాక్' కార్యక్రమంలో తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మల్లి వేమన, తానా ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ కొమ్మన, తానా జాయింట్ సెక్రటరీ లోకేష్ నాయుడు కొణిదాల, తానా ఫౌండేషన్ ట్రస్టీ డా. ప్రసాద్ నల్లూరి, తానా మీడియా కోఆర్డినేటర్ పరమేష్ దేవినేని, తానా కమ్యూనిటీ సర్వీసెస్ కో ఆర్డినేటర్ సాయి బొల్లినేని, తానా టీమ్ నుంచి అను ప్రసాద్ యలమంచిలి, సుజయ్ ఇనగంటి, రాజేంద్ర ముప్పలనేని, అనిల్ రాయల, వెంకటేష్ యలమంచి, ఈశ్వర్ గుండువంటి, చినసత్యం వీర్నపు, సుధీర్ చింతమనేని వంటి పలు నగర ప్రముఖులు, కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# TANA Backpack Program for Children in Need – DFW



With the new school year just around the corner, TANA is proud to continue its tradition of helping local students succeed. Through the Dr. Gorrepati Navaneeta Krishna TANA Back Pack Program, we provide backpacks filled with essential supplies to children in need across the Dallas-Fort Worth area.

This year, backpack distribution will take place on: Saturday, August 9th at 11:00AM

**Location:** 1100 Raider Drive, Euless, TX 76040

We warmly invite you to join us in making a positive impact in our community. If you would like to support this cause, donations can be made easily through the following link:

**https://tana.org/projects/dfw-backpack-program-2025**



# తానా గోరింటాకు పండుగ విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో వర్జీనియాలో 'ఆడపడుచుల గోరింటాకు పండుగ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని తానా ప్రత్యేకంగా ఈ వేడుకను నిర్వహించింది. ఈ వేడుకలకు మహిళలతో పాటు పలువురు ప్రముఖులు, తానా నాయకులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా తానా సాంస్కృతిక విభాగం కో ఆర్డినేటర్ సాయిసుధా పాలడుగు మాట్లాడుతూ, ఏ దేశంలో ఉన్నా మన సంస్కృతి, సంప్రదాయాల్ని కాపాడుకోవడంలో తెలుగు మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని తెలియజేశారు. అమెరికాలో తెలుగు వారి జీవన విధానం, సంస్కారం, పండుగల్ని భావి తరాలకు తెలియజేయడం కోసం, భాష, కట్టుబొట్టుల్ని కాపాడడం కోసం తానా ఆధ్వర్యంలో ఇలాంటి కార్య క్రమాలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. తానా సాంస్కృతిక విభాగం కో-ఆర్డినేటర్ సాయిసుధా పాలడుగు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఈనాడు తెలంగాణ ఎడిటర్ డీఎన్ ప్రసాద్, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు ముఖ్య అతిథులుగా హాజ రయ్యారు. పెద్ద సంఖ్యలో స్థానిక తెలుగు మహిళలు హాజరై గోరింటాకు పెట్టుకొని సందడి చేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతుల్ని అలరిం చాయి. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టాయి. ఏ దేశంలో ఉన్నా మన సంస్కృతి, సంప్ర దాయాల్ని కాపాడుకోవడంలో తెలుగు మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తారని సాయిసుధా పాలడుగు అన్నారు. అమెరికాలో తెలుగువారి జీవన విధానం, భాషా సంస్కృతులు, సంస్కారం, పండుగల్ని కాపాడు కోవడంతోపాటు భావితరాలకు తెలియజేసేందుకు తానా ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్టు ఆమె తెలిపారు.









అధ్యక్షుడు నరేన్ కొడాలి మాట్లాడుతూ, ''ఐదు దశాబ్దాల తానా సుదీర్ఘ ప్రయాణంలో అనేక ఎత్తు పల్లాలు, మరెన్నో ఆటుపోట్లు తట్టుకుని సగర్వంగా నిలబడి తన ఉనికిని చాటుకుంది. భవిష్యత్తులో 50 వసంతాలకు చేరుకోనున్న సందర్భంగా 'న భూతో న భవిష్యతి' అన్న రీతిలో తెలుగు ప్రజల కీర్తి దశదిశలా వ్యాప్తి చేసేలా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తాం. ప్రవాసాంధ్రులు వీటిలో భాగస్వాములై విజయవంతం చేయాలి,'' అని ఆయన పిలుపునిచ్చారు.

అమెరికాలోని తెలుగుదనాన్ని ఒకే వేదికపైకి తీసుకొచ్చి అమ్మభాషకు, తెలుగుజాతికి గుర్తింపు, గౌరవాన్ని తానా తీసుకొచ్చిందని మన్నవ సుబ్బారావు కొనియాడారు. ఒక జాతి అస్థిత్వాన్ని, ప్రత్యేకతను చాటి చెప్పేది మాతృభాషే అన్నారు. ''మాతృభాషను విస్మరించిన ఏ జాతీ మనుగడ సాగించలేదు. అనేక జాతులు మాతృభాషను విస్మరించి కాలగర్భంలో కలిసిపోయాయి. ఇది చరిత్ర చెప్పే సత్యం. భాష సాంస్కృతిక వారధి. అందుకే మాతృభాష మృతభాష కాకూడదని ఇక్కడి ప్రవాసాంధ్రులు చేస్తున్న కృషి అభినందనీయం,'' అన్నారు.

ఈ కార్యక్రమంలో సుధీర్ కొమ్మి, జానీ నిమ్మల పూడి, రాజేష్ కాసరనేని, అనిత మన్నవ, శ్రీవిద్య సోమ, అనిల్ ఉప్పలపాటి, రవి అడుసుమిల్లి, భాను మాగులూరి, శాంతి పారుపల్లి, కవిత చల్లా, త్రిలోక్ కంతేటి, సాయి బొల్లినేని, సత్య సూరపునేని, ఉమా కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తానా పాఠశాల

## మన తెలుగు మన పిల్లలకోసం..

మాతృభాష తెలుగు మన ఆస్తి, అస్తిత్వం.. భాషే బంధానికి మూలం... అమెరికాలో మన ప్రవాస తెలుగింటి చిన్నారులకు సరళంగా, కష్టపడి కాకుండా ఇష్టపడి నేర్చుకునే విధానంలో తెలుగుభాషను ఎన్నో ఏళ్లుగా నేర్పిస్తున్న తానా విభాగం 'పాఠశాల' రాబోయే విద్యా సంవత్సరానికి (2025 - 2026) అడ్మిషన్స్ జరుగుతున్నాయి. తెలుగు, భాష మాత్రమే కాదు.. శతాబ్దాల మన చరిత్ర, జీవం, జీవనం... మనముందు, మన తర్వాత తరాల వారికి అనుబంధంగా, అనుసంధానంగా, సాంస్కృతిక వారధిగా నిలిచే మన మాతృభాషను కాపాడుకుందాం. మన చిన్నారులను పాఠశాలలో చేర్పించి ఈ తరం మన సమిష్టి భాద్యతను చిత్తశుద్ధితో నిర్వహిద్దాం.



# VISWA GURUKULAM

## *Registrations are open!*

We are pleased to announce Dharma classes in Telugu, with a focus on Raamayanamu values in this year.

Admissions are now open for the upcoming academic year (2025-2026).Please register using the below link and contact if you have any question about Classes.

***Contact***
**Rajani Maram**
**301-537-5001**

Interested?
Please register using the link below.

**https://events.tana.org/viswa-gurukulam/-2025**



# TANA SAKATAM

## *In World's largest India Day Parade in California!*












# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

## Telugu Association of North America

**కథలు చెప్పడంలో ఆసక్తి ఉందా? అయితే**
**విశ్వ గురుకులం " కథావాహిని" మీకు ఆహ్వానం పలుకుతూ ఉంది!**

# Special Invitation for Story Tellers!

if you're Interested in teaching
"VALUES AND VIRTUES FROM THE RAMAYANAM"
and Dharma Classes, Please register using the link below.
https://tinyurl.com/TANAStoryTime

- ✓ *Duration : 1 year | Just 1.5 hour per week*
- ✓ *We provide training and content*
- ✓ *A chance to inspire the next generation while connecting with your roots!*

## Calling Telugu-Speaking Youth in America!

*If you have a passion for storytelling, Viswa Gurukulam invites you to share inspiring moral and epic (Itihasa) stories — and become a voice for preserving our timeless heritage.*

**కార్యక్రమం పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుంది.**

For More Info : Rajani Maram Text : 301-537-5001 Email : viswagurukulam@tana.org

## తానా–మంచి పుస్తకం

# బాలల పుస్తకాల ఆవిష్కరణ

2017 నుంచి మొదలుపెట్టి తానా, మంచి పుస్తకం సంస్థ సహకారంతో ప్రతి రెండేళ్లకి ఒకసారి తెలుగులో పిల్లల కోసం రచనల పోటీ నిర్వహిస్తోంది. ఈ పోటీలవల్ల తానాకు మంచి పేరు రావటంతోపాటు బాలల కోసం పుస్తకాలు విరివిగా రావడం ప్రారంభమైంది. ఇందులో రెండు విభాగాలు ఉంటాయి. మొదటి విభాగంలో పది సంవత్సరాల లోపు పిల్లలకి బొమ్మలతో కూడిన చిన్న చిన్న వాక్యాలతో పుస్తకాలు ఎంపిక చేయడం, మరో విభాగంలో పది సంవత్సరాలు పైబడిన పిల్లలకి దాదాపు నలభై పేజీలతో నవల లేదా కథాగుచ్ఛాలు . ఈ పోటీలో గెలుపొందిన చేసిన రచనలను మంచి పుస్తకం ప్రచురిస్తుంది. ఈ రచనల పోటీలో ఎంపికైన రచనలకు, వాటికి బొమ్మలు వేసిన చిత్రకారులకు చెరొక రూ. 15,000 చొప్పన తానా బహుమతి అందజేస్తుంది. దానితోపాటు ఈ పోటీ నిర్వహణకు అయ్యే ఖర్చు కూడా తానా భరిస్తుంది. ఈ పుస్తకాల ప్రచురణ బాధ్యత మంచి పుస్తకం సంస్థది.

ఈ సంవత్సరం జరిగిన పోటీలో విజేతలకు బహుమతి పంపిణీ, ప్రచురించిన పుస్తకాల ఆవిష్కరణ ఇటీవల హైదరాబాదులో జరిగింది.







ఆగస్ట్ 10, శనివారం హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్ 'తానా-మంచిపుస్తకం' ఆధ్వర్యంలో నిర్వహించిన బాల సాహిత్య రచనల పోటీలో గెలుపొందిన పది పుస్తకాల ఆవిష్కరణ జరిగింది.

వాసిరెడ్డి నవీన్ అధ్యక్షులుగా జరిగిన ఈ సభలో జెఎన్ఎ & ఫైన్స్ ఆర్ట్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య టి. గంగాధర్, తానా బోర్డు ట్రస్టీ రవి పొట్లూరి పుస్తకాలను ఆవిష్కరించారు. ఆకాశవాణి విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ సి.ఎస్. రాంబాబు ఈ సభలో పాల్గొన్నారు.

కథాసాహితి సంపాదకుడు వాసిరెడ్డి నవీన్ అధ్యక్షోపన్యాసం చేస్తూ, పిల్లల్లో సృజనాత్మక నైపుణ్యం వెలికి తీసేలా పుస్తకాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. పుస్తకాలు పిల్లల బుర్రలకు పదునుపెట్టేలా సరళమైన భాషలో భావం అర్థమయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఆచార్య టి. గంగాధర్ మాట్లాడుతూ వినోదం, విజ్ఞానం ఉన్నవే మంచి రచనలని, ఇప్పుడా విలువలు కనిపించడం లేదని అన్నారు. ప్రస్తుత సమాజంలో పిల్లల ఊహలకు రెక్కలు తొడిగేలా, వారిలో పరిసరాలు, సామ ఆజిక విషయాలపై అవగాహన పెరిగేలా విరివిగా రచనలు రావాల్సిన అవసరం ఉందన్నారు.

తానా బోర్డు ట్రస్టీ రవి పొట్లూరి మాట్లాడుతూ... ఈరోజుల్లో బాలసాహిత్యం తీసుకురావడం పెద్ద సవాల్‌గా మారిందన్నారు. తెలుగుతోపాటు ఇతర భాషల్లోనూ బాలసాహిత్యం తగ్గుతోందన్నారు. వీడియోల రూపంలో కథలు వస్తున్నా, పుస్తకం చదివినప్పుడే బాలలు అద్భుతమైన ఊహా ప్రపంచంలో విహరిస్తారని అభిప్రాయపడ్డారు.

సి.ఎస్. రాంబాబు మాట్లాడుతూ... పిల్లలకు మంచి పుస్తకాలు అందించే బాధ్యతను రచయితలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా పుస్తక రచయితలు, వాటికి బొమ్మలు గీసిన కళాకారులను సత్కరించారు.

ది బుక్ షెల్ఫ్ లైబ్రరీ వ్యవస్థాపకురాలు హరిప్రియ బత్తుల, ఆకాశవాని విశ్రాంత సంచాలకురాలు ముంజులూరి కృష్ణకుమారి పుస్తకాలను పరిచయం చేశారు.

మంచి పుస్తకం నిర్వాహకుడు సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించారు..

# ధనలక్ష్మి






✻ శ్రీరమణ



*21 సెప్టెంబర్ 1952న గుంటూరు జిల్లాలో పుట్టిన శ్రీరమణ అసలు పేరు వంకమామిడి రాధాకృష్ణ (కామరాజు రామారావు). వీరి మొదటి కథ వెలుగు తగ్గని వజ్రం 1970లో ఆంధ్రపత్రికలో అచ్చయినా, 1993లో ఆంధ్రజ్యోతిలో అచ్చయిన బంగారు మురుగు కథతో కథారచయితగా గుర్తింపు పొందారు. మిథునం, సింహాచలం సంపెంగలు కథాసంపుటాలు ప్రచురించారు. అనేక హాస్యరచనలు, వందల కొద్దీ పేరడీలు రచించారు. బాపు-రమణలతో కలిసి కొన్ని సినిమాలకు, అనంతరం వివిధ పత్రికలలోనూ పనిచేశారు. 18 జులై 2023న 70వ ఏట హైదరాబాద్‌లో మరణించారు.*

సీతారామాంజనేలు ఎనిమిదో తరగతిలో నా క్లాసుమేటు. ఒకే బెంచీలో కూచునేవాళ్లం. సిల్కుచొక్కా, సిల్కు పైజామా, వాచీ, రెండు ఉంగరాలూ– బొద్దుగా, నల్లగా నిగనిగలాడుతుండేవాడు. ఫెళఫెళలాడే ఇస్త్రీ చొక్కా జేబులో ఎప్పుడూ డబ్బులు గలగలలాడుతూ వుండేవి. వీటికితోడు ఆకుపచ్చ హంబర్ సైకిలు వుండడం– సెంటు నూనె గమగమలతో షంషేర్గా స్కూలుకి వచ్చే సీతా రామాంజనేలంటే మా అందరికీ కొంచెం ఈర్ష్యగానే వుండేది. వీటన్నిటివల్లా సంక్రమించిన దర్జా కాకుండా అసలు పెద్దరికం ఇంకోటి కూడా వుంది అతనికి. అదేంటంటే– ఈశ్వరయ్య అనే ఓ పెద్దాయనకి పిల్లలు లేకపోతే దగ్గర దాయాది పిల్లాడని సీతారామాంజ నేయుల్ని దత్తు చేసుకున్నారు. ఆయన ఇప్పుడో కాసేపో అనే స్థితిలో వుండి ఇంటి దీపం పెళ్లి కళ్లారా చూడాలని తహతహలాడితే దత్తపుత్రుడి పెళ్లి ధనలక్ష్మితో జరిపిం చేశారు. అంచేత సీతారామాంజనేలు మా స్కూలు మొత్తం మీద పెళ్లయిన విద్యార్థి. ధనలక్ష్మి మా బళ్లోనే మూడోక్లాసు చదువుతుండేది.

మా ఈశ్వరయ్యగారొకటి తలిస్తే ఈశ్వరుడు వేరొకటి తలచాడు. ఇప్పుడో కాసేపో అనుకున్న ఈశ్వరయ్యగారు తిప్పుకుని తేరుకుని యధావిధిగా దుకాణంలో కూచుని వ్యాపారం వ్యవహారం చూసు కోవడం మొదలుపెట్టారు. 'గొడ్డొచ్చిన వేళ, బిడ్డొచ్చిన వేళ అంటారు– మా సీతారావుడు వచ్చి నాకు ఆయుష్షు పోశాడు,' అని పెద్దాయన మురిసిపోయాడు. ఆయన బతికిపోడం బానే వుంది కాని, అకాల వివాహం రామాం జనేలుకి కొంచెం ఇబ్బందినీ, బోలెడు పెద్దరికాన్నీ తెచ్చి పెట్టింది. అసలే అమిత మితభాషి, పైగా తనని విచిత్రంగా, కొంచెం హేళనగా అంతా చూస్తున్నారనే అనుమానం కొంత. ఎవరూ అతన్ని 'ఏరా' అని పిలిచే వారు కాదు. నాతో కొంచెం చనువుగానే వుండేవాడు. నేను మాత్రం 'ఏవోయ్' అని పిలిచేవాణ్ణి. అతనికి అప్పు డప్పుడు హోంవర్క్ దస్తూరి మార్చి నేను చేసి పెడుతూండే వాణ్ణి. దానికి బదులుగా గ్రౌండులో తన సైకిల్ మీద మూడునాలుగు రౌండ్లు కొట్టడానికి ఛాన్స్ ఇచ్చేవాడు. ఆకుపచ్చ హంబర్ సైకిలు– పైగా బ్రూక్స్ సీటు, డైనమో, తళతళలాడే నికెల్ స్పోక్స్‌లో కాసేపైనా దాని మీద సవారీ చెయ్యడమంటే నా ప్రాణానికి చిన్న విషయం కాదు.

ఒకరోజు సైన్స్ క్లాసులో కోడిగుడ్డులో భాగాలు చెప్పమని మాస్టారు అడిగితే, 'పై పెంకు మరియు కోడి పిల్ల,' అన్నాడు రామాంజనేలు. సైన్సాయన రెచ్చిపోయి అతని పెద్దరికాన్ని పక్కనపెట్టి రామాంజనేల్ని బెంచీ ఎక్కించారు. పాపం, తల వంచుకుని వేలి వుంగరాలు తిప్పుకుంటూ నిలబడ్డాడు. మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్టు సరిగ్గా అదే సమయానికి ధనలక్ష్మి గల్లుగల్లున గజ్జెల చప్పుడుతో పరుగున వచ్చి రొప్పుతూ రోస్తూ తరగతి గుమ్మంలో నిలబడి, 'ఇదిగో రామాంజనేలూ, నాకు పెన్సిలు కావాలి...' అని బిగ్గరగా అక్కడినించే అరిచింది. ఒక్కసారి క్లాసంతా గొల్లుమంది. అసలే బెంచీ మీద అవమానభారంతో కుంగిపోతున్న రామాంజనేలుకి నెత్తిన పిడుగుపడ్డట్టయింది. ఆకుపచ్చ పట్టులంగా, పట్టు జాకెట్, మెడలో ఎర్రరాళ్ల నెక్లెసు, కంటినిండా కాటుక, గట్టిగా అల్లిన ఒంటిజడ, ఎనిమిదేళ్ల ధనలక్ష్మి క్లాసు నవ్విన నవ్వుకి బిత్తరపోయి తత్తరపడి గల్లుగల్లున పారిపోయింది. పాపం! క్లాసు నిశ్శబ్దంగా వుంది. ధనలక్ష్మి గజ్జెల చప్పుడు క్రమంగా దూరమైంది. మాస్టారు కోడిగుడ్డు పాఠం మళ్లీ అందుకోబోతుంటే– రామాంజనేలు ఆంజనేయుడిలా ఒక్కసారి డెస్క్ మీంచి కిందికి దూకాడు. రోషం కమ్మేసిన అతని ముఖం తుమ్మల్లో పొద్దుగూకినట్లుంది. చరచరా బయటకు నడిచి, వరండాలో సైకిల్ స్టాండు పెద్ద చప్పు డయేలా తీసి అక్కడే సైకిలెక్కాడు. వెళ్తూ క్లాసు గుమ్మంలో ట్రింగ్ ట్రింగ్‌మని బెల్ కూడా కొట్టాడు.

అంతటి వెర్రి ధైర్యం జరిగిన అవమానంలోంచి వచ్చిందేగాని పాపం అతను పెద్దమనిషే! జరిగిందానికి మాస్టారు ఖంగుతిన్నాడు. ఏమీ అనలేక, "ఒరే వీడి పుస్తకాలు యావత్తూ తెచ్చి స్టాఫ్‌రూంలో పెట్టు రాస్కెల్," అని క్లాస్ లీడర్‌కి పురమాయించి, తిరిగి కోడిగుడ్డు పాఠంలోకి వెళ్లిపోయారు.

ఆ తర్వాత మళ్లీ సీతారాంజనేలు స్కూలు పక్కకి రాలేదు. ధనలక్ష్మి కూడా బడి ఆవరణలో మళ్లీ కనిపించ లేదు.

"ఎటూ కొట్టు మీద నాకూ సొంతమనిషి అవసరమే... కాస్త మంచీచెడూ, లాభం నష్టం తెలుసుకుంటాడు," అని ఈశ్వరయ్యగారు సరిపెట్టుకున్నారు. ఎప్పుడేనా వాళ్ల దుకాణానికి వెళితే రామాంజనేలు కనిపించేవాడు. మాటామంచీ వుండేదికాదు, ఏదో ముక్తసరిగా ఒక చిన్న నవ్వు తప్ప.

*

సీతారామాంజనేలు స్కూలు మానెయ్యడంవల్ల అప్పుడప్పుడు హంబర్ సైకిల్ తొక్కే అదృష్టం నాకు పోయింది. పదో తరగతి తర్వాత ఇంటర్‌కి పక్క ఊరు వెళ్లాలి. అప్పుడు ఎటూ సైకిల్ యోగం పడుతుందని ఆనందపడుతున్న తరుణంలో మా స్కూలుని జూనియర్ కాలేజీ చేశారు. నా చదువుతోపాటు దరిమిలా డిగ్రీ కాలేజి కూడా అయింది. ఇహ జన్మకి సైకిల్ యోగం లేదని అర్థమైపోయింది. అత్తెసరు మార్కులతో ఏదో గట్టెక్కాం అనే లెక్కలో మెల్లిగా డిగ్రీలోకి వచ్చిపడ్డాను.

అసలు నాకు రామాంజనేలు స్ఫూర్తితో చదువు మానెయ్యాలని కోరిక ఉండేది. అయితే రామాంజనేలు వాళ్ల నాన్న తీసుకున్నంత తేలిగ్గా మా నాన్న తీసుకోక పోగా, 'వాళ్లకంటే వ్యాపారాలున్నాయ్... మనకేం ఉంది బూడిద... ఎన్టీఆర్ పుణ్యమా అని కరణీకాలు కూడా పోయాయి. అక్షరముక్క లేకపోతే అడుక్కు తినాల్సిందే,' అని ఘాటుగా దీవించాడు. ఒకరోజు ఈశ్వరయ్యగారికి ఈశ్వరుడి ఆజ్ఞ అయింది. ఆయన పోయాక తెలిసిందేమంటే ఎటూ ఎవడో పరాయివాడికి పోయేదేకదా అని చేరదీసిన గుమాస్తాలు నలుగురూ కలిసి దుకాణం దోచేశారనీ, కరిమింగిన వెలగపండులా అయిందనీ, ఇవ్వాల్సిన బాకీలకీ రావల్సిన జమలకీ సరికి సరి, హళ్లికి హళ్లి, సున్నకి సున్న అయింది. దుకాణం మూతపడింది. ఇరవై ఏళ్ల సీతారామాంజనేలు, పదిహేడేళ్ల ధనలక్ష్మి మిగిలారు. దత్తపుత్రుడు అవడం వల్ల ఈశ్వరయ్యగారి వంశం మాత్రం మిగిలింది.

*

ఒకరోజు సెంటర్లో కనిపించి, "మీకోసమే చూస్తున్నా. ఒకసారి మా ఇంటికి వస్తారా," అన్నాడు రామాంజనేలు– వెళ్లాను. అంగడి వీధిలో ఇంటి మీద ఇళ్లు – అందులో ఒక చిన్న గది ముందు రేకుల వరండా.

ఇంట్లో అడుగు పెట్టగానే, "ఇదిగో ఆయనొచ్చాడు..." అన్నాడు రామాంజనేలు ముక్తసరిగా. అంతకు ముందు నా గురించి ఏం చెప్పాడో తెలియదు.

"కూర్చో అన్నయ్యా. నీతో కొంచెం మాట్లాడాలి," లోపల్నించి రేకుల వరండాలోకి వస్తూ అంది ధనలక్ష్మి. ఆరోజు ఎప్పుడో బుట్టబొమ్మలా ఉన్న ధనలక్ష్మిని క్లాసు రూం గుమ్మంలోంచి చూడడం తప్ప మళ్లీ ఎప్పుడూ చూడలేదు. ఇదే మళ్లీ చూడడం.

వయసుకి మించిన పెద్దరికం. మాటల్లో ఎంతో పొందిక స్ఫురించింది.

"మా పరిస్థితి మీకు తెలిసే ఉంటుంది. ఉన్నట్టుండి వీధినపడ్డాం... ఏం చెయ్యాలో పాలుపోవడంలేదు... మీ ఫ్రెండు సంగతి తెలుసుగా... అదేమన్నా అంటే ఏ కొట్లోనో పొట్లాలు కట్టే ఉద్యోగం చేస్తానంటాడు... నావల్ల చదువు చెట్టెక్కిందంటాడు. చీమలకి చక్కెర దొరగ్గా లేంది... మనుషులం... మనకి నాలుగు మెతుకులు దొరకవా అని ధైర్యం చెప్పబోతే ఉన్నదుండగా నాకో గుదిబండని నిన్ను తగిలించారు అని చిరాకుపడతాడు. ఎంత చెడ్డా ఈశ్వరయ్యగారి దత్తుడంటారు గందా."

"సర్లే, ఆ సోది ఆపి అసలు విషయం చెప్పు," అన్నాడు సూటిగా రామాంజనేలు.

"ఏం లేదన్నయ్యా! ఇక్కడే ఈ వసారాలో పిండిమర పెట్టాలని యోచన చేశాం. ఊళ్లో ఎక్కడా లేవుకదా గిరాకీ వుంటుందని ఆశ. మిషను పదివేలు అవుతుందన్నారు. నగానట్రా అమ్మితే అంతవరకు వస్తుందిగానీ, కరెంటు సామానుకి మూడువేలు అవుతుందిట. అందుకని మరకి మూడువేలు తగ్గుతుంది. నువ్వు కాస్త మీ ఫ్రెండుతో బెజవాడ వెళ్లి కంపెనీ వాళ్లకి నచ్చజెప్పి తగ్గే మూడువేలూ వాయిదాల మీద తీసుకునేట్టు ఒప్పించాలి. మీ రామాంజనేలు రెండోముక్క మాట్లాడితే నాలిక అరిగిపోతుందనుకుంటాడు. కాస్త నువ్వు సాయం వెళ్లి ఈ పని సానుకూలం చేసి పెట్టాలన్నయ్యా..." అడిగింది ధనలక్ష్మి.

"ఓ దానికేం భాగ్యం. కంపెనీవాళ్లు అంతమాత్రం వాయిదాలు ఇస్తార్లే," అని భరోసా ఇచ్చాను.

వారం తిరక్కుండానే పిండిమర బిగించారు. ఊళ్లో పదిమందికీ తెలియడానికి ఆట్టే రోజులు పట్టలేదు. ఎప్పుడూ ధనలక్ష్మి అక్కడే ఉండి మర నడపడం, ఆపడం, బెల్టులు మార్చడం, కోనులు సరిచెయ్యడం, చిన్నచిన్న మరమత్తులు చేయడంతో సహా అన్నీ నేర్చుకుంది. అప్పుడప్పుడే బస్తీ కళ వస్తున్న ఆ ఊళ్లో ఏకైక పిండిమర అవడంవల్ల తొందర్లోనే అందుకుంది. 'ఆదివారమునాడు అరటి మొలిచింది... సోమవారమునాడు...' అన్న వారాల పాటలాగానే.

నెల తిరిగేసరికి పిండిమరకి రోజుకి పన్నెండు గంటలు తిరిగేటంత గిరాకీ వచ్చేసింది. బియ్యం, నూకలు, గోధుమలు, మినుములు, పెసలు పిండికోసం తెచ్చుకునేవాళ్లు. తర్వాత నెలలో ఇవన్నీ తనే తలొక బస్తా తెప్పించి నిలవబెట్టింది. అక్కడే సరుకు కొనుక్కోవడం, అక్కడే మర ఆడించుకు వెళ్లడం- జనం ఈ సౌకర్యమూ బాగానే వుందనుకున్నారు. బెజవాడ కంపెనీ వాళ్ల వాయిదాలు తీరాయి. పసుపుకొమ్ములకి ఇంకో మెషిన్ వాళ్లే బిగించి వెళ్లారు. ఇపుడు సమస్త పిండిరకాలే కాక, పసుపు కూడా మరపట్టడం మొదలైంది. మర కట్టేసే వేళకి మానిక నిండా చిల్లర వచ్చేది- చిల్లర శ్రీమహాలక్ష్మి అని మురిసిపోయేది- చిల్లర పదేసి రూపాయల వంతు పొట్లాలు కట్టి హోటళ్లవాళ్లకి, ఇతర షాపుల వాళ్లకి వందకి పది రూపాయల లాభానికి అమ్మేది. పొద్దుటే పిండిమర షెడ్డు ఊడిస్తే సమస్త పిండిరకాలు, పసుపు, రోడ్డు దుమ్ము దువ్వతో కలిసి ఒక సరికొత్త దినుసు చేరేది. అయిదేసి గుప్పిళ్లు ఒక పొట్లంగా కట్టి, సున్నిపిండి పేరు మీద అమ్మడం ప్రారంభించింది ధనలక్ష్మి. రోజూ ఇరవై పొట్లాల దాకా అయ్యేవి. అమ్మకాలు బాగానే వుండడం చేత కవర్లు చేయించి, దానిమీద వాణిశ్రీ కలర్ ఫోటోతోబాటు- 'సమస్త వనమూలికలతో తయారైంది. చర్మసౌందర్యానికి తప్పక వాడండి - ధనశ్రీ సున్నిపిండి. వెల ఒక్కరూపాయి మాత్రమే,' అని కూడా అచ్చు వేయించింది.

ఊడ్చిన సరుకునిబట్టి సున్నిపిండి ఆదాయం ఉండేది. ధనలక్ష్మి మళ్లీ నగానగ్రా ఏర్పాటు చేసుకుంది. పెద్దరికం పెరిగింది. కొడుకు పుట్టాడు. ఈశ్వర్ అని పేరు పెట్టుకుంది, రామాంజనేలు అంతగా ఇష్టపడకపోయినా. ధనలక్ష్మిని అందరూ ధనమ్మ అని పిలవడం మొదలు పెట్టారు. పిండిమర ఊళ్లో ఓ కొండగుర్తు అయింది. పిండిమర మెలకువలన్నీ ఇప్పుడు ధనమ్మకి కొట్టిన పిండి.

"ఎట్లాగూ బియ్యాలూ, అపరాలూ అమ్ముతూనే వున్నాం గందా- కాస్తో కూస్తో పెట్టుబడికి డబ్బుంది- ఉప్పు, చింతపండూ కూడా తెచ్చుకుంటే మళ్లీ మన కిరాణావ్యాపారం మన గుమ్మంలోకి వస్తుంది గందా- పిండిమర పుణ్యమా అని మన ఇల్లు సెంటరైపోయింది. ఇంట్లోనే కొట్టుపెడితే వచ్చినంత బేరం వస్తుంది. నీకూ చేతినిండా పని వుంటుంది..." అని సలహా ఇచ్చింది.

వారం తిరక్కుండా సంచుల్లో, డబ్బాల్లో సరుకు దిగింది. సీతారామాంజనేలు మళ్లీ ఓ కొట్టువాడయ్యాడు.

"మనం చిన్నవాళ్లం- సెంటర్లో పెద్ద షాపులవాళ్లతో పోటీపడాలంటే ఒకటే చిట్కా- మన దగ్గర సమస్తం దొరుకుతాయని పేరు పడాల. ధనియాలు, దాసించెక్క, గుగ్గిలం, గురిగింజలు, కరక్కాయలు, కచూరాలు అన్నీ మన కొట్లో ఉండాలి- వాటివల్ల మన కొట్టుకి



పేరొస్తుంది– పేరొస్తే బేరాలు వాటంతటవే వస్తాయ్…” వ్యాపారసూత్రం చెప్పింది ధనలక్ష్మి. రామాంజనేలు మొదట కొంచెం రోషపడ్డా, సూత్రం అమలుపరచి ధనమ్మ చెప్పింది నిజమేనని నిరూపించాడు.

రాత్రి పొద్దుపోయాక కొట్టు సర్దుకోవడం, అక్కడే పడుకోవడం– మళ్లీ పిండిమర చప్పుడుతో వీధి మేల్కొనేది. సీతారామాంజనేలుకి భాగ్యమూ, దాంతో పాటు బట్టతల క్రమంగా రావడం ఊరంతా గమనించింది. నేను బి.ఇడి పూర్తిచేసి శాయంగల విన్నపాలై వున్న ఊళ్లో, చదివిన స్కూల్లో వెయ్యి రూపాయల కన్సాలిడేటెడ్ జీతంమీద ఉద్యోగంలో చేరాను. సొంత ఊరు, సొంత భార్య– కొంత నయం కదా! వద్దంటే వినకుండా ఫిబ్రవరి నెలలో నా పెళ్లి ముహూర్తం పెట్టారు. అమ్మాయి బి.ఎ. ఫైనలియర్. పరీక్షలు అవనీండి అంటే– అదేం ఫర్వాలేదు పరీక్షలు పరీక్షలే, పెళ్లి పెళ్లే అన్నారు పెద్దలూ, సుముహూర్తం నిశ్చయించిన దైవజ్ఞులూ. ఇహనేం, ఏతత్ శుభముహూర్తానికి అందరూ తరలడం, పెళ్లి అవడం జరిగింది. మూడు నెలల తర్వాత పెళ్లికూతురు పరీక్ష తప్పడమూ, నెల తప్పడమున్నూ కూడా జరిగింది. శుభలేఖల్లో చి.సౌ. శకుంతల– బ్రాకెట్లో బి.ఎ. అని ఏ ముహూర్తాన అచ్చువేశారో, ఆ బ్రాకెట్లు విడకపోగా… మనమేం ఈ మహానగరంలో ఊళ్లేలాలా ఉపన్యాసాలివ్వాలా,‘ అని సాగదీస్తూ శకుంతల ఇద్దరు పిల్లలతల్లిగా సెటిలైపోయింది. అద్దె నవలలు, సకుటుంబ వార పత్రికలు చదువుకోవడం, రేడియో వినడం, తిట్టుకుంటూనే టీవీలో సమస్త సీరియల్సు చూడడం శకుంతల వ్యాపకాలు. నా బడి, రాబడి కూడా శకుంతలని గొప్పగా ఆనందపరచలేక పోయాయి. అట్లాగని పెద్ద బాధా లేదు.

ఇంటిసరుకంతా నేను రామాంజనేలు షాపులోనే కొనేవాణ్ణి. ధనమ్మ చాలా ఆత్మీయంగా అంతవరకూ జరిగిన కొత్త సంగతులన్నీ అరమరికలు లేకుండా చెప్పేది. ఓరోజు నే వెళ్లేసరికి భార్యాభర్తలిద్దరూ ఘర్షణ పడుతున్నారు.

“నువ్వేదో పెద్ద ఇందిరాగాంధీ అనుకుంటున్నావ్… నోరు కాస్త కట్టెయ్యకపోతే మర్యాద దక్కదు… తెలివితేటలు మాకూ వున్నాయ్…” రామాంజనేలు అరుపులకి ధనమ్మ బిక్కమొహం వేసుకుంది. నావైపు చూసి,

“నువ్ చెప్పన్నయ్యా న్యాయం. ప్రతిదానికీ నేను అరుస్తానంట. రోజంతా పిండిమరలో వుంటే గొంతు పెంచి మాట్లాడ్డం అలవాటైంది. అది కూడా అపచారమేనా…” ధనమ్మ సంజాయిషీకి ఏం బదులు చెప్పాలో తెలియక తికమకపడుతుంటే, “మాట మార్చకు… నీకు మొగుడి లక్ష్యం వుంటే రాత్రి అట్టా చేస్తావా…” అని కసిరాడు మళ్లీ.

“ఏంటి తప్పు… మంత్రసానితనం ఒప్పుకున్నాక ఏదొచ్చినా పట్టాల… అన్నయ్యా జరిగింది చెబుతా… ఎవరిది తప్పో నువ్ చెప్పు. నిన్న అర్థరాత్రివేళ నాయుడు గారు సాయంగా వచ్చి తలుపు తట్టి వైద్యానికి శొంఠి కొమ్ము కావాలంటే ఈ మగాడు కిటికీలోంచి లేదన్నాడు. నేను ఉంది అన్నాను. డబ్బాలన్నీ గాలించి నాయుడిగారికి శొంఠిపిక్క ఇచ్చాను. పదిపైసల బేరానికి కక్కుర్తిపడ్డానని తెల్లార్లూ నన్ను సాధించాడు. పైగా పెద్దాయన దగ్గర ఈయనగారి మాట పోయిందట… మీ ఫ్రెండు తెగోదారు. నేను కక్కుర్తి ముండని…” అంటూ ఎక్కిళ్లు పెట్టింది ధనమ్మ.

“అప్పుడేమో గుదిబండ గుదిబండ అన్నాడు… ఇప్పుడు చూస్తే ఈ తీరు…”

“ఇహ చాల్లే నోర్ముయ్,” అన్నాడు మితభాషి.

నేను ఏ తీర్పు చెప్పలేదు. కానీ మూడోరోజున నాయుడుగారి పచారీ సరుకుల ఖాతా వేరే కొట్లోంచి రామాంజనేలు కొట్లోకి మారింది. రామాంజనేలు కాజా తిన్నాడు.

*

“సాయంత్రం స్కూలు తర్వాత మన కొట్లో కాస్త కాగితం గట్రా చూసిపెడితే మీకేమైనా ఇబ్బంది అవుతుందా? రోజూ ఓ గంటసేపు…” చాలా వినయంగా అడిగాడు రామాంజనేలు. నేను తటపటాయిస్తుంటే… “మీ పనికి వెల కట్టలేనుగానీ, నెలకి మూడొందలు – లేదంటే సరుకుగా పుచ్చుకున్నాసరే,” అన్నాడు.

వెంటనే ధనమ్మ అందుకుని, “అన్నయ్యా, రొక్కం వద్దు. సరుకే లాయకి. మీ ఇంటి పట్టీ ఎంతైతే అంత…

మేం ఇస్తున్నామని మీరు వృథాగా పట్టుకుపోరు కదా... పదిరూపాయలు మీకు అదనంగా ముడితే మాకేం తరిగిపోదు. అయినా నువ్వెవరు? మేమెవరు?..." కాదన డానికి వీల్లేకుండా బిగించేసి పార్ట్‌టైం ఉద్యోగానికి ఒప్పించారు దంపతులు.

రోజూ సాయంత్రం స్కూలు నుంచి సరాసరి షాపుకి వెళ్లి సరుక్కి సంబంధించి ఉత్తర ప్రత్యుత్తరాలు, ఇంకేమైనా చిల్లర రాత పనులుంటే చూసేవాణ్ణి. సరిగ్గా నెల ఒకటో తారీఖున ఇంటి సరుకు మొత్తం, సున్నిపిండి మినహా ఇంటికి చేరేవి.

అసలే బడిపంతులు ఉద్యోగంతో చిన్నబుచ్చుకున్న శకుంతలకి ఈ చిల్లరకొట్టు గుమాస్తాగిరి బొత్తిగా నచ్చ లేదు. కానీ, నాకు మాత్రం డబ్బుల విషయంలో వెసులు బాటు కనిపించింది. ధనమ్మ అన్నట్టు లక్ష మాటలు గుప్పెడు కొర్రలకి సరికావు కదా!

ఒకరోజు పని ఒత్తిడివల్ల కొట్లో ఆలస్యం అయితే– ఒక మూర మల్లెపూలు, నాలుగు జిలేబి చుట్టలు పొట్లం కట్టించి, "ఇంటికి తీసుకెళ్లు అన్నయ్యా... నీకు చిన్నచిన్న సరదాలు కూడా తెలియవు," అంటూ చిరునవ్వుతో పొట్లాలు నా చేతికి ఇచ్చింది.

"ఓవరైంకి ఓదార్పన్నమాట... తెలివంటే మీ చెల్లిదే. వ్యాపార మర్మాల మీద ఓ పుస్తకం రాయించండి. ఎమ్మే బిజినెస్ మేనేజ్‌మెంట్ వాళ్లకి టెక్స్‌ట్ పుస్తకంగా పెట్టచ్చు," అన్నది శకుంతల, పొట్లాలు పరిశీలించి.

ఎప్పుడైనా స్కూలుకి వెళుతూ, 'ఇవ్వాళ కొంచెం లేటవుతుంది,' అని చెబితే, "పిల్లలూ! మీకు జిలేబీ చుట్టలు, నాకు మల్లెపూలు వస్తాయిరోయ్," అని బ్రాకెట్ బి.ఎ. చమత్కరించేది. మా ఆవిడ చమత్కారానికి నవ్వేసే వాణ్ణి. చమత్కారాలకి చింతకాయలు రాలవు కదా.

*

ధనమ్మ సంకల్పంతో భద్రాచలం యాత్రాస్పెషల్ బస్సు వేశాడు సీతారామాంజనేలు. నలభైమందిని కూడ గట్టాడు. మూడోరోజు యాత్ర. భోజనాలతో సహా తలకి వంద రూపాయలు. ఇద్దరు వంటవాళ్లతో కావాల్సిన సరుకు, సరంజామాతో బస్సు బయలుదేరింది. మా జంటకి ఫ్రీ టిక్కెట్లు మంజూరైనాయి. 'యాత్రాస్థలాల్లో కొబ్బరికాయలు గిలక్కాయల్లా వుంటాయి,' అని చెప్పి రెండు వందల టెంకాయలు, పసుపు, కుంకుమ పొట్లాలు, అగరుబత్తీలు, కర్పూరం అన్నీ బస్సు మీద వేయించింది ధనమ్మ. కృష్ణ స్నానం, కనకదుర్గమ్మ దర్శనం, గోదావరి స్నానం, రాములవారి దర్శనం పూర్తి చేయించి, మూడో రోజుకి బస్సు ఇంటికి చేరింది.

ఇక్కడ నుంచి తీసుకెళ్లిన సరుకు సంబరాలు, టెంకాయలు అన్నీ ఖాళీ అవడంవల్ల ఆ బరువుకి సరిపడా భద్రాచలం అడవిలో కుంకుళ్లు, సీకాయ, విస్తరాకులు, కొండచీపుళ్లు బస్సు మీద లోడ్ చేయించాడు రామాంజ నేలు. స్వామికార్యం, స్వకార్యం కూడా పూర్తయింది.

ఇంటికి చేరాక ఏ లోపం లేకుండా చక్కగా యాత్ర జరిపించినందుకు అంతా సంతోషించారు. మా బి.ఎ., "ఈ ట్రిప్పులో చాలా మిగులు– భక్తి సంగతి అట్లా వుంచండి– టెంకాయల అమ్మకాలు, భోజనాలకి కొట్లో సరుకే– ప్లస్ అక్కడ అడవి పంటలన్నీ అణాకానీకి తెచ్చారు కదా... ఇక్కడ బేడా అర్ధణాకి అమ్ముతారు. ఈసారి తిరుపతి, శ్రీకాళహస్తి వేయించండి. అక్కడ చింతపండు కారుచౌక," అంది.

కానీ అప్పటికే తిరుపతి యాత్ర ఖాయం అయినట్టు మా గుదిబండకి తెలియదు.

నిత్య వ్యాపార పారాయణలో తగినంత డబ్బు చేరింది. పెద్ద బజార్లో పెద్దషాపు అమ్మకానికి వస్తే కొన్నారు. కానీ కలిసొచ్చిన చోటుగదా అని కిరాణా కొట్టు వున్నచోటే వుంచాడు. దండిగా చిల్లర కురిపిస్తున్న పిండి మర చప్పుడు వాళ్లకి కమ్మని సంగీతంలా వీనుల విందు చేస్తోంది. ఆ ఇంటిమీదే గది, దానిమీద ఇంకో గది వేశారు. అది వాళ్లకి ఒంటి స్తంభం మేడలాగానూ, చూసే వాళ్లకి ఫ్యాక్టరీ పొగగొట్టంలాగానూ వుంది.

సెంటర్లో విశాలమైన షాపు వుండడంతో ఎరువుల ఏజెన్సీ యిస్తామని కంపెనీవాళ్లు ఇల్లు వెతుక్కుంటూ వచ్చారు.

"మనకెందుకు గొడవ– పైగా బోలెడు పెట్టుబడి," అన్నాడు రామాంజనేలు.

"మన దగ్గర రొక్కం వుంది కదా," అంది ధనమ్మ.

"డబ్బుంటే ఉండదా?"

"ఉంటది. డబ్బు కూడా పచ్చి సరుకులాంటిదే. ఇంట్లో వుంటే గుండ్రాయి, బయటి కెళితే కోడిపెట్ట. ఎరువుల అమ్మకం మీద కమీషన్ ఉంటది. తరుణంలో ఎరువులిచ్చి పంటల్లో రైతుల దగ్గర సరుకు తీసుకుంటాం– సరుకు టోకున వస్తే చిల్లరన అమ్ముతాం. కొట్టుకి అద్దె లేదు. డబ్బుకి వడ్డీ వస్తది..." ధనమ్మ ధోరణికి అడ్డుపడి, "ఇహ చాలు... అరటిపండు వొలవద్దు అర్థమైందిలే," అన్నాడు రామాంజనేలు.

పెద్దబజార్లో ఈశ్వర్ ఏజెన్సీస్ వెలిసింది. ఏజెన్సీ వ్యవహారాలు చూసుకోడానికి బెంచీ ఎక్కించిన సైన్స్ మాస్టారుని పెట్టుకున్నాడు. ఆయన రిటైరై బాధ్యతలు మిగిలి ఉండడంతో ఏదైనా ఉద్యోగం కోసం చూస్తున్నారని తెలిసి స్వయంగా పిలిచి పెట్టుకున్నాడు రామాంజనేలు.

ఎరువుల వ్యాపారం మూడు కాపులు ఆరు పంటలుగా సాగుతోంది. నేను మొత్తం అన్ని వ్యవహారాల్లోనూ ఆంతరంగిక సలహాదారుగా వుండిపోయాను. ఉన్నట్టుండి పెద్ద విపత్తు వచ్చిపడింది. జాతీయ విపత్తు! రాజీవ్ గాంధీ హత్య! దేశం యావత్తూ బావురుమంది. అల్లకల్లోలం అయి ప్రజాజీవనం స్తంభించిపోయింది. రైళ్లు, బళ్లు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. కొన్నిచోట్ల దారితప్పాయి. ఎక్కడా కదలికలేదు. లూటీలు, దహనకాండలు జరిగాయి. జాతికేకాదు, రైళ్లకీ బస్సులకీ గమ్యం అగమ్య గోచరమైంది. సరిగ్గా అదే సమయంలో ఈశ్వర్ ఏజెన్సీస్ వారికి చేరాల్సిన రెండు వ్యాగన్ల యూరియా బెజవాడ జంక్షన్లో దారితప్పాయి. ఆంధ్రా రావాల్సినవి బాంద్రా చేరాయి. ఇక్కడ ఎరువుల తరుణం వచ్చిపడింది. సరుకు లేదు. రైల్వేవాళ్లకి ఫోన్ల మీద ఫోన్లు చేస్తే... పాపం వాళ్లు మాత్రం ఏంచేస్తారు? రెండు వ్యాగన్లూ పొరబాటున వేరే గూడ్స్‌కి తగిలించేశారట! నేను కంగారుపడుతున్నాను గాని రామాంజనేలు నిమ్మకి నీరెత్తినట్టు వున్నాడు.

"ఎంత ప్రాప్తమో అంత– నువ్వు కంగారు పడొద్దన్నయ్యా," అని ధనమ్మ నాకు ధైర్యం చెప్పింది.

నెలరోజుల తర్వాత వ్యాగన్ల జాడ తెలిసింది. మరో పదిరోజులకి భద్రంగా అడంగు చేరాయి. అప్పటికి యూరియా ధర రూపాయికి అర్థ పెరగడమూ, ఎక్కడా స్టాకులేక బ్లాకు మార్కెట్ అమ్మే స్థితి రావడం జరిగింది. సరుకు గొడౌన్ చేరకుండానే ఖర్చయిపోయింది.

లక్షన్నర నికరంగా మిగిలింది తెలుపూ, నలుపూ కలిపి. ఈశ్వర్ ఏజెన్సీస్ లాభాల ఊబిలో కూరుకు పోయింది. "కలిసి రావడం మొదలైతే అంతా కలిసి రావడమే..." అన్నాను సంతోషంగా. సీతారామాంజనేలు క్లుప్తంగా నవ్వి ఊరుకున్నాడు.

"తంతే గారెలబుట్టలో పడ్డట్టయింది..." అంది ధనమ్మ. బొడ్లోంచి బంగారునగ తీస్తూ, "ఇదిగో చూడన్నయ్యా! రొక్కంగా ఇస్తే ఏ పులుసులోనో పడి పోతుంది. మనకింత ఉపకారం చేశారు గందా వాళ్ల రుణం ఎందుకు మనకి... ఆరుకాసులు పెట్టి చేయించా ఈ గొలుసు. ఇదిగో ఆయనగారి అడ్రసు. బెజవాడ రైల్వే స్టేషన్ దగ్గర్లోనే ఇల్లు. ఈ వారం ఆయనకి నైట్ డ్యూటీ. పగలు ఇంట్లోనే వుంటారు. గుట్టుచప్పుడుగా ఆయనకి చేర్చి రావాలి. రామాంజనేలు వెళితే లేనిపోని ఆరాలు... ఎందుకొచ్చిన తంటా..." అంటూ నగ నా చేతికి ఇచ్చింది ధనమ్మ. నాకు సంగతి పూర్తిగా అర్థంకాలేదు. ఆ ఊ అనకుండా నిలబడితే, "ఆ పెద్దాయన తల్చుకోబట్టే గారెల బుట్టలో పడ్డాం..." అంది ధనమ్మ.

నేను నివ్వెరపోయాను. కాస్త తేరుకుని, "ఇంకా నయం. తిరిగి తిరిగి వచ్చేసరికి యూరియా ధర పడిపోతే పుట్టి మునిగేది," అన్నాను.

"అట్లాంటిది జరిగితే రైలు వాళ్ల దగ్గర నష్టపరిహారం లాగవచ్చని హామీ ఇచ్చాకనే..."

తర్వాత మాటలేవీ నాకు వినిపించలేదు. నగ అందుకుని–

*ఏ వేదంబు పఠించె లూత...*
*చెంచే మంత్ర మూహించె...*
*చదువులయ్యా కావు... శ్రీ కాళహస్తీశ్వరా!*

ఆ కవిగారికి మనస్సులోనే నమస్కరించాను.

❇

ఊరి మొగలో వున్న అరెకరం స్థలం బేరానికి వచ్చింది. ధనమ్మ కొనాలని ప్రస్తావించింది. “వాళ్ల పిల్ల పెళ్లి కుదిరిందట... అవసరానికి అమ్ముతున్నారు... లక్ష చెబుతున్నారు గాని, నాలుగైదువేలు తక్కువే ఖరారు చేసుకోవచ్చు... తీసుకుంటే బావుంటది గందా...” అంది.

రామాంజనేలు రెచ్చిపోయాడు. “... నీకేం పొయ్యే కాలం... అది తాడిలోతు గుంట... ఏం చేసుకుంటాం...”

“పల్లం కాబట్టే అంత మంచిచోట ఆ ధరకి ఇస్తామన్నారు... నే చెప్పేది సవిత్రంగా విను.”

“నేను వినను, ఆ చెరువు పూడ్చాలంటే మన ఆస్తులన్నీ అమ్మాలి... నిన్ను నిలబెట్టి సమాధి చెయ్యడానికి పనికొస్తది...” అంటూ కొట్టిపారేశాడు.

మళ్లీ మళ్లీ నచ్చచెప్పింది. మా అందరిచేతా చెప్పించింది. రామాంజనేలు కాస్త మెత్తబడ్డాడు. అయినా డెబ్భైవేలకి మించి ధర పెట్టే ప్రసక్తి లేదన్నాడు. బేరసారాలు జరిగాయి. చివరికి డెబ్భై రెండువేల రెండొందల యాభైకి రామాంజనేలు సరే అన్నాడు. స్థలం ధనమ్మ పేర బదిలీ అయింది. మంచిచోటు చౌకగా కొన్నాడని ఊళ్లో అంతా అనుకున్నారు. రామాంజనేలు చాలా ఆనందపడ్డాడు.

“మీ రామాంజనేలు నివురుకప్పిన నిప్పు... పైకి తేలడుగాని బుర్రంతా గుజ్జే... మా మగపురుషులు మంకుపట్టుతో కూచోబట్టి ఆ ధరకి నిక్షేపంలాంటి స్థలం వచ్చింది. ఆ నిదానం... నిబ్బరం నిమ్మకి నీరెత్తినట్టు కూచున్నాడు. దానివల్ల పాతికవేలు లాభించింది...” ధనమ్మ నాతో అంటున్న మాటలు గుగ్గిలం పొగలా హాయిగా రామాంజనేలుని ఆవరించాయి. ఆరోజు అమ్మకాల తాలూకు డబ్బు లెక్కెట్టుకుంటూనే ధనమ్మ మాటలు వోరకంట విని ఆనందపడ్డాడు. ముచ్చటపడ్డాడు. మురిసిపోయాడు. రామాంజనేలు బుగ్గలు ఉల్లిగడ్డలైనాయి.

చెరువు చెరువుగానే ఉంచి సిమెంట్ స్తంభాలు లేపి కప్పు వేశారు. అది విశాలమైన గోడౌన్ అయింది. ఎరువుల లారీలు సరాసరి గోడౌన్‌లోకి వెళ్లిపోతాయి. తాడిలోతు గుంటని ఈవిధంగా సద్వినియోగం చేసుకున్న రామాంజనేలుని మెచ్చుకోనివాళ్లు లేరు.




“ఊరోళ్లంతా నీ గురించి చెప్పుకుంటున్నారు... దిష్టి తగుల్తుందో ఏం పాడో...” అని రామాంజనేలుకి నిమ్మకాయ దిగదుడిచింది ధనమ్మ.

*

రామాంజనేలు ఎరువుల కొట్టుకి వెళ్లగా చూసి, “ఈమధ్యన మీ ఫ్రెండు మొహం మతాబులా వెలిగిపోతోంది చూశావా అన్నయ్యా,” అంది ధనమ్మ.

“ఔను మరి, స్థలం చౌగ్గా కొన్నాడు. బ్రహ్మాండమైన ఐడియాతో గుంటని గోడౌన్ చేశాడు!” అని నేనంటే ధనమ్మ మొహం చిన్నబుచ్చుకుని–

“అన్నయ్యా, కడుపు చించుకుంటే కాళ్లమీద పడుద్ది. తోడబుట్టిన లాంటివాడివి కనుక చెబుతున్నా. అన్నిట్లో నామాటే నెగ్గుతోందని తెగ ఉక్రోషపడిపోతున్నాడు. పని కట్టుకు కుళ్లు మాటలు అంటాడు. అన్నీ ఉండి సంసారంలో సుకం లేకపోతే ఏంటి లాభం? కాపరం అన్నాక తగ్గూ మొగ్గూ వుంటే సర్దుకుపోవాలి గందా... లక్క బంగారం అంటిపెట్టుకు వుంటేనే తాళిబొట్టు నిండుగా ఉండేది... ఎవరో ఒకరు తగ్గితే పోలా?” ధనమ్మ మాటలు పొడుపుకథ పొడుస్తున్నట్టుందిగానీ నాకేం అర్థంకాలేదు.

“మనసులో పెట్టుకో అన్నయ్యా– చిట్టీ పాడి పాతికవేలు స్థలం వాళ్లకి ఇచ్చా, ఎంత అవసరానికి అమ్మితే సలీసుగా ఇస్తారా... ఇదంతా తన తెలివి అని మురిసిపోతున్నాడు... ఆ గంటలో నన్ను నిలబెట్టి సమాధి చేస్తా

నన్నాడు మీ ఫ్రెండు. గోడౌను ఆలోచన నాది. కాపరం కోసం ఆ కిరీటం ఆయనకే పెట్టా... తన తెలివిని గుర్తించానని తెగ సంబరపడిపోతున్నాడులే... పదేళ్లు యెనక్కి వెళ్లిపోయాడంటే నమ్ము..." అంది ధనమ్మ కొంచెం సిగ్గుపడుతూ.

ఇంతలో ఈశ్వరబాబు రావడంతో ప్రస్తావన దారి మళ్లింది.

"ధనమ్మా, ఓ పది ఇవ్వవే..." అన్నాడు వస్తూనే.

"ఎందుకురా అస్తమానం పదులూ, పాతికలూ..." అంటూనే ధనమ్మ మానికలోంచి గుప్పెడు చిల్లరతీసి ఎంచబోతుంటే,

"నోటు... నోటు," అన్నాడు ఈశ్వరబాబు చిరాగ్గా.

కొరకొరా ఒకసారి వాడివంక చూసి నోటు ఇచ్చి పంపేసింది.

"అన్నీ అబ్బ గుణాలే... అన్నయ్యా! వీడు ఎనిమిదో కళాసులోకి వచ్చాడు... మీ ఫ్రెండు పోలిక వస్తుందేమో నని దిగులుపడి చస్తున్నా."

"మా ఫ్రెండు ఏం చేదు మేశాడు... మేమంతా చదివి ఏం సాధించాం."

"అంతమాట అనకు అన్నయ్యా! మా ఈశ్వర బాబుని గట్టిగా చదివించాలి. ఆళ్ల నాయన ఉప్పు, చింత పండు అమ్ముకుంటే ఈశ్వరయ్య హాయిగా ఎ, బి, సి, డిలు అమ్ముకుంటాడు. ఈరోజుల్లో చదువుని మించిన గొప్ప యాపారం ఏముందన్నయ్యా!" అంటూ పింఛం విప్పింది.

"కాపోతే అతిగారాబంతో వాళ్ల నాయన చెడగొడతాడని బయపడి చస్తున్నా. వాడు అయిదడిగితే పదిస్తాడు. పైగా ఉన్న యాపారాలు చూసుకుంటే చాలదా అంటాడు. కూస్త ముందుచూపు ఉండాలి గందా. మనకి ఊళ్లో ఎరువుల గోడౌను వుండనే వుంది... కాపోతే పైన ఇంకో నాలుగు అంతస్తులు వేస్తాం గిరాకీనిబట్టి. ఈశ్వరయ్య ఇక్కడుంటే చేతికి రాడు. ఎక్కడైనా మంచి ఇస్కూలు చూడు... మీ ఫ్రెండు ససేమిరా కాదంటా డనుకో– ఆడి సంగతి నే చూసుకుంటాగాని ఈడి సంగతి నువ్వు చూడన్నయ్యా..." చాలా గట్టిగా చెప్పింది ధనమ్మ.

ఎరక్కపోయి చెప్పానని మనసులో లెంపలేసుకున్నాను.

ఆరోజు పొద్దుటపూట అందరం ఎరువుల షాపులో ఉండగా ఈశ్వరబాబు వచ్చి పాతిక రూపాయలు కావా లన్నాడు.

"అడిగినంత ఇస్తాగాని ఓరయ్యా, బాగా చదువుకో... పైగా ఎనిమిదిలోకి వచ్చావ్. దేవకమ్మ ఎనిమిదో కానుపు కంసుడికి ప్రాణగండం అయినట్టు మన వంశానికి ఎనిమిదో కళాసులో చదువు గండం ఉంది నాయనా... జాగరత..."

రామాంజనేలు చురుగ్గా ఒక చూపు చూశాడు. ఈశ్వరయ్యకి వంద రూపాయల నోటు ఇచ్చాడు.

"అసలెందుకురా డబ్బు?" ధనమ్మ నిలదీసింది.

"పుస్తకాలు కొనుక్కోవాలి."

"మీ నాన్న ఎనిమిదో తరగతి బుక్కులు ఇంకా మీ ఇస్కూల్లోనే వున్నాయిరా... పోనీ నీకు పనికొస్తాయేమో..." అంది ధనమ్మ కిలకిల నవ్వుతూ.

ఈశ్వరబాబు వందనోటు అందుకుని ఆకుపచ్చ హంబర్ సైకిల్ ఎక్కాడు.

ఎరువుల వ్యవహారం చూస్తున్న మాజీ సైన్స్ మాస్టారు ధనమ్మ మాటలకి వచ్చిన నవ్వు లౌక్యంగా ఆపుకున్నారు.

నేను ముఖం తిప్పుకుని దిక్కులు చూస్తూ నిలబడ్డా.

అంతా విని అందర్నీ గమనిస్తున్న రామాంజనేలు మీసాలు మిరపకాయలైనాయి. ముక్కుపుటా లెగిరి పడ్డాయి. ధనమ్మ వంక దెబ్బతిన్న పులిలా చూశాడు.

కాసేపటికి నిబ్బరించుకున్నాడు. నా దగ్గరికి వచ్చి,

"ఈశ్వరయ్యని ఎక్కడైనా హాస్టల్ వున్న మంచి స్కూల్లో వేయాలండీ... ఇక్కడ వుంటే ఆడాళ్ల గారాబానికి గాడిదైపోతాడు... ఎక్కడ బావుంటుందో కాస్త వాకబు చెయ్యండి. ఎంత ఖర్చయినా ఫర్వాలేదు," అన్నాడు రామాంజనేలు రోషంగా ధాటిగా తిరుగులేని నిర్ణయం తీసుకున్న మగాడిలా.

ధనలక్ష్మి, 'హమ్మయ్య,' అనుకుంది తను నెగ్గి నందుకు.

*ఇండియా టుడే వార్షిక సాహిత్యసంచిక, 1995*

# చిరిగిన దుప్పటి మీద చుక్కలపందిరి

## యార్లగడ్డ రాఘవేంద్రరావు

**1**

అదంతే...
జీవనమధ్యరేఖ వెన్నెముకను తొడుక్కునేలోపే
అక్షాంశాల రేఖాంశాల కింద పదును పెట్టుకుంటూ
ఓ యుద్ధపునీడ

అదెప్పుడూ...
తల్లికోడిలా రెక్కల్లోకి తోడుకోబోతుండగానే
ఊపిరి చుట్టూ చుట్టపురాళ్లలా తీతువుకూతల ఊడలు

అదేమిటో...
పసుపుకుంకుమ గడపల నిండా
తోరణాల పేరంటాలు
గడపల కిందేమో చూపులు పట్టనంతగా
చెదలు కట్టిన లోయలు

**2**

అదంతే...
మురిపెమాడుతున్నట్టున్నా
వాలుగాలి సుడి కాజేసుకుపోయే పిచ్చుకగూడు

అదేమిటో...
చుట్టూ మిణుగురుతోటలో బాల్యమైపోయినంతలోనే
ముగ్గులనవ్వులు ఎరుగక గుల్లబారిన మొండినేల

అదెప్పుడూ...
వచ్చీరాని కలమీంచి జారిపడి కీలు విరిగిన ప్రాణాల్ని
అరగదీసుకునే ఎండుటాకుల ఋతువు

**3**

అదెందుకో...
ఎప్పుడూ పక్కవాడు జరిగొచ్చిన నీ చోటును నీదే
అనిపించుకోడానికి వేసుకుంటున్న
తలకిందుల ఆసనం

అదంతే...
ముడుచుకున్నా విచ్చుకున్నా ఏ సమయం మీంచైనా
ఎప్పటికీ తప్పుకోని ఓ వెకిలినవ్వు

అదెప్పుడూ...
భుజాన వేసుకుతిరిగే వ్యక్తిత్వ వికాస పాఠాల్ని
పొడిచి పొడిచి తినే కాకి

**4**

జీవితమా
ఎందుకో మరి
అదెప్పుడూ చిరిగిన దుప్పటిలోంచి
చాచుకున్న చుక్కలపందిరే!

మనమూ...
ఏమిటో మరి
ఏ వేళా వలతాళ్లు కొరికి తప్పించుకోలేని చేపలం!
ఎదగడం మరచిపోయిన ఎన్నెలవంకలం!!



యార్లగడ్డ రాఘవేంద్రరావు ముప్పై ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న కవి. ఒక దీర్ఘ కావ్యంతోపాటు ఆరు కవితాసంపుటాలు ప్రచురించారు. 'ముంతపొగ' దీర్ఘ కావ్యానికి 'ఫ్రీవర్స్ ఫ్రంట్' బహుమతి లభించింది. నివాసం హైదరాబాదు.



వంశీ

## ప్రయాణిక జ్ఞాపకాలు

# పాపికొండల మీద మంటలు

మర్నాడు పొద్దుట రాజమండ్రిలో వుండే గూటాల మూర్తి (బుల్లియ్య) గారేసుకుని చంద్ర శేఖర్‌గారి ఇన్నోవాలో బయల్దేరి పాపికొండలెళ్లాం.

శేఖర్‌గారి గెస్ట్‌హౌస్ పేరు 'వేదగౌతమి.' కుమారదేవం గోదారి ఒడ్డునుంది.

ఆమధ్య దాంట్లో దిగిన నేను శేఖర్‌గారికో కథ చెపితే చాలా ఇంప్రెసయిపోతా అర్జంటుగా నాకు అడ్వాన్స్ ఇచ్చేసి, "ఈ కథని మీరెంత తొందరగా డెవలప్ చేస్తే అంత తొందరగా సినిమా మొదలెడదాం," అన్నారు.

అది పోలవరం ప్రాజెక్ట్ మీద కథ. దాన్ని డిటెయిల్ చేసే పనిమీదే హైదరాబాద్ నుంచి ఫోన్ చేస్తే, గుంటూర్లో వుండే చంద్రశేఖర్‌గారు వెంటనే బయల్దేరొచ్చేసేరు.

ఇదంతా ఫ్లాష్ బ్యాక్. మేమెక్కిన ఇన్నోవా ముందుకెళ్తుంది.

*



ఒకప్పుడు ఇదే ఏటిగట్టు మీంచెళ్తుంటే నిండు గోదా ట్లోంచి ఒకటే గాలి. ఇప్పుడు ఎండిపోయినా గోదాట్లోంచి ఏ గాలీలేదు.

లారీలూ ట్రక్కులూ బస్సులూ ఒకటే గోల, ఒకటే రద్దీ. ఎక్కడబడితే అక్కడ తవ్వేయడంతో ఎలాబడితే అలాగైపోయింది పోలవరం.

సితారలో కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి... పాట తీసిన పాండురంగడి గుడి చుట్టూ మెరక గుట్టలు... కుడిపక్క దూరంగా గోదారి మధ్యలో వెన్నెల్లో గోదారి అందం... పాట తీసిన మహానందేశ్వరస్వామి గుడికి ఈ ఒడ్డు నించే ఇసక దారేసేసి ఉంది.

ఎక్కడికక్కడ ప్రాజెక్ట్ వెహికిల్స్. ఈ ప్రాజెక్ట్ చూడ్డానికి వచ్చే టూరిస్టుల కోసం గవర్నమెంటు ఏర్పాటు చేసిన బస్సులు... గందరగోళంగా వుంది.

"పోలవరం దగ్గర ఈ చివర్నించా చివరికి గట్టేసేసేరు గాబట్టి టూరిస్టు లాంచీలిప్పుడు 'కంపెనీ రేవు' నించి బయల్దేరుతున్నాయి," అని మూర్తిగారు చెప్తుంటే, "కంపెనీ రేవా... అదెక్కడుంది?" అన్నారు చంద్రశేఖర్ గారు.

"ముందుంది సారూ ...దేవీపట్నం రేవు ఎదురు గుండా," అన్నాడు మూర్తి.

"ఒకప్పుడు బోటునిండా కిటకిటలాడతా టూరిస్టులు. గమ్మత్తైన డ్రెస్సేసుకున్న డేన్సరు ఆ బోటు టాపెక్కి, లేటెస్ట్‌గా రిలీజైన సినిమాలో పాటలకి డేన్సులు చేసేది. మధ్యమధ్యలో మైక్ పట్టుకొచ్చే గైడు గోదారి అందాల గురించి కథలు చెప్పేవోడు. అంతలాంటి సందడితో రాజమండ్రి రేవులోంచి బయల్దేరేదా బోటు. అలా ఒకచోటు కాదండి. బోట్లన్ని బోట్లు పాతకాలంనాటి లాంచీలు, ఈటికి మధ్య ప్రైవేటు లాంచీలూ... ఒకటే సందడి కిందుండేది. ఏసీ బోట్లయితే పట్టిసీమనించే బయ ల్దేరేయి. కొన్నాళ్లకి అన్నీ పట్టిసీమకి మారిపోయినియ్యి. ఆ తర్వాత పోలవరం ఏఎమ్జీ దగ్గరకి. ఇప్పుడు ప్రాజెక్ట్ కోసం గోదారి గట్టెయ్యడంతో కంపెనీ రేవులోకి మారి పోయినియ్యి,

"ఆమధ్య పోశమ్మగండి దగ్గర ఒక బోటు కాలి పోడం, ఈమధ్యింకో బోటు మునిగిపోయి జనాలు చచ్చి పోడంతో దవిళేశ్వరం ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ హేండో






వర్లో వున్న బోట్లన్నీ కాకినాడ పోర్టోళ్ల చేతుల్లో కెళ్లిపోయి నియ్యి. ఆళ్లేమో ఒక బోటుకింతే కెపాసిటీ, ఇంత తక్కువ మందే ఎక్కాలని కండిషన్ పెట్టడంతో ఈ బోట్లోళ్లు టిక్కెట్టు రేట్లు పెంచేసేరు. దాంతో యాత్రికులు తగ్గి పోయేరు," అంటా ఆ పాపికొండల టూరిజం కథంతా ఆ మూర్తిగారు చెప్పుకొస్తుంటే చాలా ఇంట్రస్టింగా వింటున్న చంద్రశేఖర్‌గారు కారుని బోట్లుండే ఆ కంపెనీ రేవు దగ్గరకి పోనిమ్మన్నారు.

మూర్తిగారు చెప్పింది నిజమే. సగానికి సగం తగ్గి పోయినియ్యా టూరిజం బోట్లు. అవతలున్న దేవిపట్నం రేవు, దానిపక్కనే కొండ. మధ్యలో ఉన్న రావిచెట్టు కింద సెట్టేసి, సూత్రధారులు సినిమా తీసేరు మా గురువు కె. విశ్వనాథ్‌గారు.

ఏదెలా మారినా గోదారి అందం అందమే. కన్య మెళ్లో మల్లెదండలాగ నిగనిగలాడతా అలాగే వుంది.

ఈ కంపెనీ రేవులో మామిడితోటుండేది. అందులో పర్ణశాల సెట్టేసి, ఆనందభైరవి సినిమా తీసేరు జంధ్యాల గారు.

అన్నీ గుర్తొస్తుండగా బయల్దేరిన ఇన్నోవా పాపి కొండలకెళ్లే రోడ్డెక్కింది.

కొంతదూరమెళ్లాకా కుడిపక్కకి తిప్పమన్నాను.

తిరిగి లోనకొచ్చిన ఇన్నోవా సింగన్నపల్లి రేవులో కొచ్చింది. ఈ రేవు ఒడ్డునే మత్స్యకారుల ఇళ్లతో సీమ చింత చెట్ల కింద తాగుబోతు రాముడి పాటల్తో గోదారి ప్రశాంతంలో సందడిగా వుండే ఆ ఊరు మొత్తం ఖాళీ అయిపోయి స్మశానంలాగుందిప్పుడు.

ఇదే రేవులో సెట్టు వేసి నేను తీసిన గోపి గోపిక గోదావరి సినిమా ఆనవాళ్లు మచ్చుకైనా లేవు. ఒక్క వంకర సీమచింత చెట్టు తప్ప.

"ఇక్కడ్నించి మనం వచ్చిన పని మొదలెడితే బాగుంటది గదా?" అన్నారు చంద్రశేఖర్‌గారు.

"పనేంటండి?" అన్నాడు గూటాల మూర్తి.

"పోలవరం ప్రాజెక్ట్ వచ్చేకా ఇటుపక్క కోట్లమందికి రకరకాల ఉపయోగాలున్నాయి. అలాగే ఆపక్కనున్న గిరిజనులకి బోల్డు అపకారం కూడా జరుగుతుంది. అదేంటో ఆళ్లనే అడిగి తెల్సుకుందారనీ," అన్నాను.

"నేను కూడా కొంత చెప్పగలను," అన్నాడు మూర్తి గారు.

"అలాగే," అంటూ ముందుకెళ్తున్న బండిని కొత్తూరు అనే ఊరి దగ్గరాపమన్నాను.

"ఈ ఊరి గోదారొడ్డునే తెలుకుల గానుగ సెట్టు వేసి జ్యోతిలక్ష్మిగారి మీద కొన్ని సీన్లు తీసేను," అని శేఖర్ గారికి చెప్తూ దారిపక్కనున్న రావిచెట్టవతల కనిపించిన దుర్గారావు అనే అతన్ని పలకరించి నాలుగు మాటలయ్యేక మేటర్లోకొచ్చి, రేపు పోలవరం ప్రాజెక్టొచ్చేకా ఈ ప్రాంతానికొచ్చే నష్టం గురించడిగేను.

"ముందు మా ఊరు ఖాళీ అయిపోద్దనుకోండి," అంటూ ఆగి చాలా సారవంతమైన ఈ భూములు, ఇక్కడి ఔషధ వృక్షాలూ జలమయమైపోతాయన్న విషయం మీద చాలా ఆవేశంగా మాటాడ్తున్న దుర్గారావు దగ్గరకి దారి కటుపక్కనున్న గుడి దగ్గర జనం వచ్చి చేరేరు.

వాళ్లంతా మాటాడుతున్నది నోట్ చేసుకున్నాకా ముందుక్కదిలిన మా బండి మాదాపురం, కోండ్రుకోటా గ్రామాలు దాటి వాడపల్లి ఊళ్లోంచెళ్తుంటే చప్పిడి పుల్లారావు కనిపించేడు.

నేనడగాల్సిందడిగేను.

కొండలూ అడవులూ మునిగిపోడంతో వర్షం పాలు పూర్తిగా తగ్గిపోద్దన్న పాయింటట్టుకుని మాటాడేడు.

బయల్దేరిన ఇన్నోవా ఘాటీ ఎక్కేసి దిగి టేకూరు గ్రామం రేవులోకొస్తే జనం లేని అందమైన ఆ రేవుని చూస్తూ తన సెల్‌లో ఫోటోలు తీసుకుంటున్నారు చంద్రశేఖర్‌గారు.

"దొంగరాముడు అండ్ పార్టీ ఎక్కువ షూటింగ్ ఈ రేవులోనే జరిగిందండి," అంటున్నాడు గూటాల మూర్తి.

అడుగుదావంటే మనుషులెవరూ కనపడ్డంలేదు. దాంతో ముందుక్కదిలి తర్వాత తగిలిన చీడూరు గ్రామంలో కమలాకరరావుగార్ని కలిసి మాటాడేం. ఆయన కాస్త చదువుకున్న మనిషి. మా కొవ్వూరు సిఐ విజయ్‌బాబుకి మంచి ఫ్రెండు.

గోదావరి అంచునంటే అంచునే వున్న వాళ్ల పొలంలో మామిడిచెట్ల కింద మమ్మల్ని కూర్చోబెట్టి, "ఎంతో విలువైన పక్షిజాతులూ జంతువులూ వృక్ష



సంపదా, ఉపయోగకరమైన సూక్ష్మజాతులూ అంతమై పోతాయి," అంటా మాటాడినా కమలాకరరావుగారు ఎప్పుడో దిగువనించి ఈ గిరిజన గ్రామాల్లోకొచ్చేసి ఇక్కడ తను ప్రేమించిన గిరిజన స్త్రీని పెళ్లి చేసుకుని ఈ గిరిజనుల్లో కల్సిపోయినాయన వయసు డబ్బై అయిదుంటది.

అక్కడ్నించి బయల్దేరి 'శివగిరి' వచ్చేం.

ఈ వూళ్లో నాకు తెల్సిన కుటుంబం వుంది. ఎప్పుడో గోకవరం అవతలున్న తంటికొండ అనే ఊరి నించొచ్చేసి ఇక్కడ సెటిలైన నల్ల సుబ్బారావుకి సొంతంగా ఒక పడవ వుంది. ఇంకో తమ్ముడు శ్రీనివాసుకి రేవులో కిరాణా కొట్టుంది. వాళ్లావిడ వరలక్ష్మి. వ్యవసాయం చేసే ఆఖరి తమ్ముడు రాంబాబు.

మేవెళ్లేటప్పటికి ఆ మూడు కుటుంబాల జనం మా చుట్టూ మూగేరు.

"మరి తొందర్లో పోలవరం ప్రాజెక్టొచ్చేస్తే ఎక్కడి కెళ్తారు?" అన్నాను.

"ఎక్కడికెళ్తాం?... తిరిగి మా తంటికొండెళ్లి పోతాం," అన్నాడు రాంబాబు.

అదొస్తే వచ్చే నష్టాల గురించడిగితే పెద్దోడైన సుబ్బారావుగారు ఆకాశం కేసి తలపెట్టి కళ్లు మూసు కుంటా, "గోదాట్లో ఇసకతోపాటు చాలా విలువైన ఖనిజాలు ఎక్కడికక్కడే వుండి పోతాయండి," అన్నాడు.

రాంబాబయితే, "అరుదైన చేపల్తోపాటు ఇతర జీవచ్ఛరాలు ఆనకట్టదాకా వచ్చి అక్క డుండిపోతాయి," అన్నాడు.

"పర్యావరణ సమతుల్యత దెబ్బతిని క్షామం, ప్రమాదకరమైన భూకంపాలూ వరదలూ రావడానికి చాలా స్కోపుంది," అన్నాడు శ్రీనివాసు.

(వాళ్లు మాటాడిన భాష ఇదికాదు. దాన్ని నా దారికి తెచ్చుకుని రాసుకుంటా పోతున్నాను.)

ఇలా ఎవరికనిపించినదాళ్లు చెప్పుకుంటా పోయాకా మేం బయల్దేరేం.

కొరుటూరు విలేజ్‌లోకొచ్చేం... తర్వాతొచ్చే శిరువాక ఆఖరి గ్రామం. దాని తర్వాత పాపికొండలు.

వెళ్తున్న మా దారికి ఎడంపక్క ఎత్తైన కొండ మీద కట్టిన కాటేజ్‌లు కనిపించినియ్యి. వాటినే చూస్తా పట్టిసీమ సురేష్ నడుపుతున్న సిరివాక రిసార్ట్స్‌లో కెళ్లేటప్పటికి రేవు ఒడ్డున టూరిస్టు బోట్లు ఆగి వున్నాయి. రిసార్ట్స్ మధ్యనున్న లాన్లో గుంపులు గుంపులుగా భోజనాలు చేస్తున్నారు టూరిస్టులు.

మమ్మల్ని చూసిన సురేష్ తమ్ముడు నరేష్ దగ్గర కొచ్చి పలకరించేక, "లంచ్ టైమ్ దాటిపోతుంది, భోజనాలు చేసేరాండీ?" అన్నాడు.

"నువ్వు పెడతావని వచ్చేం," అన్నాను.

"అయ్యో!" అంటా ఖాళీగా వున్న ఒక రూమ్‌లో భోజనాలు ఎరేంజ్ చేస్తే తింటా కొండమీదున్న కాటేజ్‌ల గురించడిగేను.

"రేపు పోలవరం ప్రాజెక్టొస్తే ఇదంతా మునిగిపోద్ది గదండీ... అందుకే కొండపైన అయిదు కాటేజ్‌లు కట్టిన ఫారెస్ట్ డిపార్ట్‌మెంటోళ్లు మాకు లీజ్‌కిచ్చేరు," అన్నాడు.

"అయిదేం సరిపోతాయి?" అన్నాను.

"ఏభై కాటేజ్‌ల ప్లాన్ శాంక్షనైంది. శాంపిల్‌కి అయిదు కట్టేరు," అన్నాడు.

"చాలా ఎత్తులో ఉన్నాయి కదా?"

"అవును, సీ లెవెల్‌కి పదిహేనొందల అడుగుల ఎత్తు సార్."

"దారెలాగ?"

"కన్నాపురం, పులిరాములగూడెం, ముంజులూరు లాంటి వూళ్ల నించి దారేసేరు. ఇప్పుడు మనం వెళ్లాలంటే మీ బండెక్కదు. మా బొలేరోలో వెళ్దాం," అన్నాడు.

ఆ పైకెక్కి కిందికి చూస్తే మాగొప్పగా కనిపించింది గోదారి తల్లి. చాలా బాగా కట్టిన ఆ కాటేజ్‌లకి పైడిపాక, దేవరగొంది, మామిడిగొంది, చేగొండపల్లి, సింగనపల్లి అంటా ఇప్పుడు ఖాళీ చేయించిన అయిదు ముంపు గ్రామాల పేర్లు పెట్టేరు.

"రేపు గోదావరి నీళ్లు పెరిగితే ఎక్కడిదాకా వస్తుంది నరేషూ?"

"నీళ్లు ఇక్కడిదాకా వస్తాయి," అంటా ఇరిగేషన్ డిపార్ట్‌మెంటోళ్లేసిన మార్క్ చూపించేడు నరేష్.







అది చూసిన నాకు భయమేసింది. "అమ్మో ఇక్కడి దాకా వస్తాయా?"

"ఈ కాటేజ్‌లు అద్దెకివ్వడం మొదలెట్టేం సార్... జనం బానే వస్తున్నారు. మొన్న మీ విజయ్‌బాబుగారు కూడా దిగేరు, ఫుడ్ గాకుండా రోజుకి మూడు వేలు," అంటా ఇంకా ఏదో చెప్తున్న ఆ నరేష్ మాటలేం వినపడ్డం లేదు.

అక్కడ పనిచేస్తున్న గిరిజనుల్నందర్నీ పోగేసి ఇంతకుముందు వాళ్లనడిగినట్టే, "పోలవరం ప్రాజెక్టు వస్తే మీకు జరిగే నష్టమేంటి?" అనడిగితే చెప్పడం మొదలెట్టిన వాళ్ల గొంతులు ప్రేతాత్మలేదుస్తున్నట్టున్నాయి.

"గవర్నమెంటోళ్లు ఎన్ని సదుపాయాలు చేసినా... ఎంతెంత చేసినా కిందకెళ్లి బతకడం మావల్లగాదు. కిందున్నోళ్లతో మాకు ఏ మాత్రం కుదరదు. మా సంస్కృతీ సాంప్రదాయాలూ, మా ఆటలూ మా ఉత్సవాలూ మొత్తం ఊడ్చుకుపోతాయి. మాకు ప్రాణమైన మా పూర్వీకుల సమాధులు జలసమాధులైపోతాయి," అంటా ఏడుస్తా ఇంకా చాలా చాలా చెప్పుకుంటా పోతున్నారు.

వాళ్లలో ఒక కుర్రోడు ఏ సమాధానం చెప్పకుండా ఏడుస్తానే వున్నాడు. ఎందుకలా ఏడుస్తున్నావని అడిగితే ఇంకొకడు చెప్పేడు.

పోలవరం ప్రాజెక్టు వచ్చి మా ఊర్నీ, మమ్మల్ని ముంచేస్తుందని బెంగెట్టుకున్న వాళ్లమ్మ మొన్నే చచ్చిపోయిందంట. అలా బెంగెట్టుకున్నోళ్లు చాలామంది ఆ కొండల్లోపల కుగ్రామాల్లో ఉన్నారంట.

అలా అక్కడ చాలాసేపుండిపోయేకా ఎప్పటికో కదిలేం. చీకటి పడబోతుంది. కొండల్లోపల అడువుల్లోపలి కుగ్రామాల్లో దీపాల వేళవుతుంది. వీస్తున్న హోరుగాలి వేలాది ఆత్మల ఘోషల్లా అనిపిస్తుంది.

శిలాఫలకాల కింద జలసమాధులవ్వడానికి దగ్గరగా వున్న ఆ జీవితాలు చేసిన త్యాగాలు ఎవరైనా గుర్తిస్తారా...? ఎన్నో జ్ఞాపకాలకి నీటి కింద సమాధులకి కనీసం సాక్ష్యం కూడా వుండదు కదా...? అవన్నీ ఆ పునాదుల కింద... ఎక్కడో అట్టడుగున వుండిపోతాయి. అంతేగదా...???

ఆలోచిస్తుంటే వెనక్కి లాగుతుంది మనసు, చివరిసారిగా వెనక్కెళ్లి అవన్నీ ఒకసారి చూసొద్దారి అనేసి...

www.techinsuranceinc.com

# TIA
## TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

HEALTH INSURANCE FOR CORPORATIONS

VISITORS INSURANCE

BUSINESS INSURANCE

COMMERCIAL PROPERTY INSURANCE

# PROTECT THE THINGS THAT MATTER MOST!

**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com



(512) 917-8686
Fax:1-512-829-3488
murali@techinsuranceinc.com

Contact Us: 10000 Gattis School Rd Unit 250,
Round Rock ,TX,78664

జ్ఞాపకాలు

❖ ఎ. జగన్నాథశర్మ

# ప్రేమంటే...???



క్షమ, ప్రేమ...

ఈ రెండూ చాలా గొప్పవి. క్షమిస్తేనే ప్రేమించగలం. ప్రేమిస్తేనే క్షమించగలం. ఈ విషయం అర్థం కావడానికి నాకు చాలా టైం పట్టింది.

1978లో 'మరోచరిత్ర' సినిమా రిలీజయింది. ఆ సినిమా నాకూ, నన్నిష్టపడే రమ్యకీ భలే నచ్చేసింది. ఇద్దరం బి.ఏ. ఫస్టియర్‌లో ఉన్నామేమెా! మరోచరిత్రకు బాగా కనెక్ట్ అయిపోయాం.

నేను బ్రాహ్మణుణ్ణి. రమ్యది వేరే కులం. కథకునిగా నన్నిష్టపడి, రమ్య నన్ను ప్రేమించింది. ఆ రోజుల్లో రచయితలంటే జనానికి పిచ్చ. పత్రికలో ఉత్తరం పడితే చాలు! మహారచయిత నంటూ పోజు కొట్టేవారు. అలాంటిది, నా కథలు పత్రికల్లో ప్రింట వడమేకాదు, వాటికి బహుమతులు కూడా రావడంతో అగ్రహారంలో నేను ప్రముఖుణ్ణయి పోయాను.

ఓ సాయంత్రం పాడుబడిన రాజుగారి కోటకు చేరుకున్నాం నేనూ, రమ్యా. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో లిద్దరివీ కాల్చేశాం. ఆ బూడిదను, కూడా తెచ్చుకున్న కూల్‌డ్రింక్‌లో కలిపి, చెరోసగం తాగేశాం.

ఇప్పుడు నీలో నేనూ, నాలో నువ్వూ ఉన్నావను కుని ఆనందించాం.

కాసేపు ఒకరి ఒడిలో ఒకరు పడుకుని, ఏవేవో మాట్లాడుకున్నాం. ఆ మాటలకు అర్థం పర్థం లేవు.

చాలా ప్రమాణాలు కూడా చేసుకున్నాం. బతికితే ఇద్దరూ కలిసే బతకాలి. ఛస్తే ఇద్దరూ కలిసే చావాలనుకున్నాం. నా వీపుమీద 'రమ్య' అని స్కెచ్ పెన్‌తో రాసింది రమ్య. అలాగే రమ్య వీపు మీద నేనూ నా పేరు రాస్తానంటే... ఆశ, దోశ, అప్పడం అంటూ నవ్వుతూ పరుగుదీసిం దామె. రమ్య నవ్వులూ, పరుగులూ, ఆమె వెంట నేను పడడం, రమ్యను దొరకబుచ్చుకుని, గుండెలకు హత్తుకోవడం... ఊరకూరకనే కన్నీరుపెట్టుకోవడం... గొప్పగా ఉండేదంతా.

మర్నాడు మళ్లీ అక్కడే కలుసుకోవాలి. ముందు రోజు అలాగే అనుకున్నాం. కాని, మర్నాడు రమ్య రాలేదు. చీకటిపడేవరకూ రాజుగారికోటలో చూసి చూసి, తర్వాత ఇంటికి చేరుకున్నాను. మనశ్శాంతిలేదు. నిద్ర పట్టలేదు. తెగించి రమ్యా వాళ్లింటికి బయల్దేరాను.

రాత్రి పది దాటింది. పదిగంటలకే నిద్రకు జోగు తోంది అగ్రహారం.

రమ్యా వాళ్లింటికి చేరుకున్నాను. కటకటాల వెనుక, హాల్లో కనిపించింది రమ్య. నన్ను చూడగానే మౌనంగా రోదిస్తూ, అటుగా రమ్మని సైగజేసింది. వెళ్లానటు. అక్కడ, చీకట్లో, నందివర్ధనం చెట్టు గుబురులో కూర్చున్నాం ఇద్దరం.

"ఏమైంది? రాజుగారికోటకు ఎందుకు రాలేదు?" అడిగాను.

"రాజమండ్రినుంచి మా మామయ్య వచ్చాడు."

"వస్తే...?"

"త్వరలో ఆ మామయ్యతోనే నా పెళ్లట!"

"అవునా?!" గొల్లుమన్నాను.

"వెధవ తిరుగుళ్లు తిరగవద్దన్నది అమ్మ. తెగించి, తిరిగావో... మీ నాన్న సంగతి తెలిసిందేగా! అసలే ఆయన పోలీస్, ఆ సంగతి గుర్తుపెట్టుకో అన్నది."

రమ్య నాన్నగారు పోలీస్ అని తెలుసుకాని, పెద్దగా భయపడింది లేదు. అయితే ఆ సమయంలో ఆ మాట భలే భయపెట్టింది.

"అయితే మీ మామయ్యను పెళ్లి చేసుకుని నువ్వు రాజమండ్రివి వెళ్లిపోతావా?" అడిగాను.

"వెళ్లను," అన్నది రమ్య.

"ప్రమాణం చేసుకున్నాంగా, బతికితే ఇద్దరూ కలిసే బతకాలి. ఛస్తే ఇద్దరూ కలిసే చావాలి."

"పదయితే, ఇద్దరం కలిసే బతుకుదాం."

"ఎక్కడికి?"

"విజయనగరం," అన్నాను.

"అక్కడ కూలో నాలో చేసుకుని బతుకుదాం," అన్నాను.

రమ్యను ఒప్పించాను, బయల్దేరదీశాను.

పదిన్నరకు విశాఖ పాసింజర్ ట్రయినెక్కి, ఒంటి గంటకు ఇద్దరం విజయనగరానికి చేరుకున్నాం.

విజయనగరం న్యూ పూర్ణా సినిమాటాకీస్‌కు దగ్గరగా ఉన్న ఓ చిన్న హోటల్లో రూం తీసుకుని, ఆ రాత్రంతా గడిపాం. తెల్లారింది. లేచిన దగ్గరనుంచీ బ్రెష్, పేస్ట్ సహా అన్నీ కావాల్సొచ్చాయి. వాటన్నిటినీ సమ కూర్చడంలో 'కాపురం' అంటే కష్టమేననిపించింది.

నా దగ్గర అయిదువందలరూపాయలు ఉన్నాయి. రమ్యమో, వెయ్యి రూపాయలు తెచ్చింది. వాటితో టిఫిన్లూ, లంచ్‌లూ, డిన్నర్‌లూ కానిచ్చాం. రెండు సినిమాలు చూశాం. రోడ్డుమీద నడచినప్పుడల్లా తెలిసినవారు తారసపడతారేమోనని భయపడి చచ్చాం. మా అదృష్టం బాగుంది. ఎవరూ తారసపడలేదు. ఆరోజు బాగానే గడిచింది. ఆ మర్నాడే...

కాలింగ్ బెల్ వినవస్తే, వెళ్లి తలుపు తెరిచాను. అంతే! రూంలోనికి ఇద్దరు పోలీసులు చొరబడి, రమ్యను బలవంతంగా లాక్కుపోయారు. అడ్డుపడిన నన్ను రెండు దెబ్బలు వేసి, నోరు మూయించారు.

పిచ్చిపిచ్చివేషాలెయ్యకు! 'ఎన్ కౌంటర్' చేసేస్తాం అన్నారు. ఆ పదాన్ని నేను మొట్టమొదటిసారి విన్నదప్పుడే!

కలసి బతుకుదాం, కలిసి చద్దాం, కూలో నాలో చేసుకుని జీవిద్దాం అనుకున్నవి కాస్తా... చావోరేవో

వరకూ వచ్చాయి. విజయనగరం పెద్దచెరువులో దూకి చనిపోవాలనుకున్నాను. కాని, దిక్కుమాలిన చావు చావడం నాకిష్టంలేకపోయింది. డబ్బులయిపోవడంతో... తప్పనిసరై, రెండు రోజుల తర్వాత అగ్రహారానికి చేరుకున్నాను.

మా ఇంట్లోనూ, రమ్యావాళ్లింట్లో తప్ప ఊరిలో మరెవరికీ నా ప్రహసనం తెలిసినట్టులేదు. అంతా నాతో మామూలుగానే ఉన్నారు. ఎక్కడా ఎలాంటి తేడా కనిపించలేదు.

వారం తర్వాత రమ్యావాళ్ల నాన్నగారు, నన్ను కలిశారు.

పోలీస్ స్టేషన్ ఆవరణలో, పెద్ద రావిచెట్టు నీడలో ఇద్దరం కుర్చీల్లో  కూర్చున్నాం.

"నిజం చెప్పు? ఇద్దరూ ఏమైనా తొందరపడ్డారా?" అడిగారు రమ్యావాళ్లనాన్నగారు.

'తొందరపడడం,' ఏమిటో నాకు అర్థం అయింది.

"భయం వేసింది సార్! తొందరపడలేదు. ఒకరి నొకరం ముద్దులు పెట్టుకుని, గట్టిగా కౌగలించుకుని పడుకున్నాం, అంతే," అన్నాను.

"గుడ్," అన్నారు రమ్యావాళ్ల నాన్నగారు.

"ఈ వయసులో ఇవన్నీ మామూలే! ఈ విషయంలో నేనిటు నిన్నుగానీ, అటు రమ్యనుగానీ తప్పుబట్టను. జరిగిందేదో జరిగిపోయింది. అంతా మరచిపో! ఎక్కడా ఈ ప్రస్తావన తీసుకురాకు," అన్నారు.

"ముందు నువ్వు డిగ్రీ పూర్తిచెయ్యి. తర్వాత పీజీ చేసి, మంచి ఉద్యోగం చూసుకో! అప్పటికీ నువ్వు రమ్యనీ, రమ్య నిన్నూ ప్రేమిస్తూ ఉంటే... మీ ఇద్దరికీ పెళ్లి చేసే పూచీ నాది. ఈలోపు మీరు మళ్లీ పిచ్చి పిచ్చి వేషాలేస్తే... తొక్క తీస్తాను," అన్నారు.

తొక్క తీయించుకోవడం బహుకష్టం అనిపించింది. డిగ్రీ పూర్తిచేయడమే సుఖం అనిపించింది. డిగ్రీ పూర్తి చేశాను. పీజీ చేసేందుకు వైజాగ్ వెళ్లిపోయాను.

డిగ్రీ పూర్తిచేసే దశలోనే రమ్య నాతో మాట్లాడడం మానేసింది. నేను కూడా దానిని పెద్దగా పట్టించుకోలేదు.

ఒకరోజు వెదకి వెదకి మరీ నన్ను పట్టుకున్నారు రమ్యావాళ్ల నాన్నగారు. వారి హోటల్ రూంకి నన్ను తీసుకుని వెళ్లారు.

"బీరు తాగుతావా?" అడిగారు.

తాగుతానన్నాను.

ఇద్దరికీ చెరో బీరూ తెప్పించారాయన. తాగసాగాం.

"రమ్యకి నీ ధ్యాసే లేదయ్యా! నిన్ను బాగా మరచిపోయింది. నీ గురించి అడిగి చూశాను. ఖరాఖండీగా నిన్ను వద్దంది. వాళ్ల మామయ్యనే పెళ్లి చేసుకుంటానంది. దాంతో ముహూర్తాలు పెట్టించేశాం," అన్నారు రమ్యావాళ్ల నాన్నగారు.

నేనేం షాకవ్వలేదుగాని ఎందుకో కళ్లు చెమర్చుకున్నాను.

"ప్రేమ అనేది సిగరెట్టులాంటిదయ్యా! హాని చేస్తుందని తెలిసినా సరదాగా తాగుతాం. తర్వాత తర్వాత మానేస్తాం. నీదీ, రమ్యదీ అలాంటి ప్రేమే! దానిని మీరిద్దరూ పెద్దగా పట్టించుకోలేదు. గుడ్," అన్నారు.

"టీనేజీ ప్రేమ నవ్వుతో ప్రారంభం అవుతుంది. ముద్దుతో పెరుగుతుంది. కన్నీటితో కరగిపోతుంది. అయిపోయిందేదో అయిపోయింది. ఏడవకు," అన్నారు.

ప్రేమించాలంటే... ముందు నటించడం తెలుసుకోవాలయ్యా! ప్రేమంటే నటించడం. గట్టిగా చెప్పాలంటే ఆ నటనలో జీవించడం. నీకూ, రమ్యకీ... మీ ఇద్దరికీ నటించడం చేతకాలేదు. అందుకు అదృష్టవంతులు," అన్నారు. నవ్వారు.

"వెళ్లి రా," అన్నారు.

వచ్చేశానక్కణ్ణుంచి.

చాలా రోజులవరకూ నాకేదీ అర్థంకాలేదు. తర్వాత తెలిసింది.

నన్ను రమ్యకంటే... రమ్యావాళ్ల నాన్నగారు ఎక్కువగా ప్రేమించారు.

*ఇందులో 'నేను' నేనుకాదు.  దయచేసి గమనించగలరు.*

# TEKLabs Inc

*Kindling the Thirst for Knowledge*

*Learn/Practice/Innovate/Master you skills in Advanced Embedded Systems*

## ARE YOU AN ELECTRICAL / ELECTRONICS / COMPUTER ENGINEERING STUDENT ?

## SHAPE UP YOUR SKILLS IN COMPETITIVE EMBEDDED DOMAIN



Aerospace



Automative



Medical




Industraial Automation

## WHAT WE OFFER

- Excellent Instructors with over 15 years industry experience
- Hands on job oriented training with real time projects
- 24x7 Lab Access for students to practice and learn
- Help with resume preparation
- Help with interview questions
- Interview support
- On-project support
- Marketing Team for a quick placement on a client project
- E-Verified employer
- Excellent referral bonus program
- Small class size so you get personal attention from the instructor
- Competitive Salary (Percentage Ratio)
- H1B Visa & GC sponsorship
- Free Accommodation is available in MI for Students and out-of-town applicants for the duration of the Training Program and until Placement on Client Project.

## For More Details

24155 Drake Rd Suite 200-B, Farmington Hills Michigan - 48335

**Phone:** (248) 246-1865 | **Email-Id:** info@teklabsinc.com




అమెరికాలోని ఆస్టిన్‌లో నివాసం ఉండే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మధు పెమ్మరాజు రాసినవి కొన్ని కథలే అయినా కథకుడుగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం కథల సంపుటి ప్రచురించబోతున్నారు.



# వైకుంఠపాళీ

* మధు పెమ్మరాజు



కంపెనీకి అభి నచ్చకపోయినా, అవసరం కనుక టెక్నికల్ ఫెలో అనే మొక్కుబడి టైటిల్ ఇచ్చి భరిస్తున్నారు.

అతని క్యూబ్‌లో ఫ్యామిలీ ఫోటోలు ఉండవు. ఎంతకీ రాని రైలు కోసం చూస్తున్న ప్రయాణికుడిలా ఉంటాడు. ఎందరో అర్హతలు లేనివారు ఎదగడం చూసాడు. తనకి ఖాళీ పొగడ్తలు మిగలడంతో వైఖరి మార్చుకున్నాడు.

అక్కడ ఉన్నంతసేపూ అతనికి అద్దాల గదిలో అబద్ధపు హడావిడి, బయట క్యూబికల్స్‌లో వంగిన తలలు మాత్రమే కనిపించేవి. పోనీ తెగించి ఉద్యోగం వదిలేద్దామంటే ధైర్యం సరిపోదు. తన ఉక్కపోతని కీబోర్డుపై చూపేవాడు. కొత్త టెక్నాలజీని చదవడం, విరివిగా అమలుపరచడమే కాకుండా తన అభిప్రాయాలని లింక్డ్ఇన్‌పై పంచుకునేవాడు.

అవకాశం ఎప్పుడు తలుపు తడుతుందో ఎవరూ ఊహించలేరు.

ఓ రోజు కార్తీ ఫోన్ చేసాడు. ఇద్దరూ ఎప్పుడో పదిహేనేళ్ల క్రితం న్యూయార్క్‌లో కలిసి పనిచేశారు. అప్పుడప్పుడూ లింక్డ్ఇన్ అభినందనలు తప్ప ప్రత్యేకంగా ఫోనెత్తి మాట్లాడింది లేదు.

కార్తీ బి.ఫార్మ్ చేసి సాఫ్ట్‌వేర్‌లోకి వచ్చాడు. ఎంత ప్రయత్నించినా ప్రోగ్రామింగ్ అబ్బలేదు. సీనియర్స్‌తో పరిచయాలని డైనింగ్ దాకా పొడిగించి పలుకుబడి సంపాదించాడు. ఏళ్లు గడిచాయి, అభి టెక్నికల్ ఫెలోగా

మారాడు, కార్తీ కంపెనీలు మారుతూ అద్దాల గదికి చేరుకున్నాడు. ఇప్పుడు పెద్ద ప్రాజెక్టులు ఔట్‌సోర్స్ చేసే స్థాయికి చేరుకున్నాడు.

ఫోన్ ఎత్తగానే, “నువ్వు టెక్నికల్ కాదు వేస్ట్‌ఫెలోవి, ఈ పాటికి ఎక్కడో ఉండాల్సినవాడివి,” అన్నాడు. ఆ తర్వాత మాటల్నిబట్టి లింక్డ్ఇన్‌లో తెగ ఫాలో అవుతున్నాడని తెలిసి అభి మొహం వెలిగిపోయింది.

“ఇంటిగ్రల్ కార్ప్ అనే ఫీనిక్స్ కంపెనీకి మిస్టర్ అభిరాం అర్జెంటుగా కావాలి,” అని చనువుగా అనగానే, అభి నిటారుగా కూర్చున్నాడు.

“అంటే, వాళ్లకి ఏదైనా సలహా కావాలా?” అని కంగారుగా అడిగాడు.

“లేదు, ఇది పక్కా బిజినెస్ ప్రపోజల్! నువ్వు సరైన టీంని తెస్తే సొంత కంపెనీ పెట్టొచ్చు,” అని తగిన అవకాశాలు అరుదుగా వస్తాయని హితబోధ చేస్తుంటే చెవులు రిక్కించి విన్నాడు.

అంత విన్నాకా, “నువ్వు తలుచుకుంటే ఎందరో దొరుకుతారు. మరి నాకెందుకు ఫోను చేసావు?” అని నిలబడి అడిగాడు.

“ఆ విషయం నాకు బాగా తెలుసు. కానీ నీలాంటి అల్ రౌండర్ మాత్రం దొరకడు. బాగా ఆలోచించుకుని చెప్పు,” అని ఇంకో కాల్ రావడంతో సంభాషణ ముగించాడు.

అభి ఆలోచనలో పడ్డాడు.

ఉద్యోగాన్ని వదిలించుకోవాలి అనుకుంటుంటే వచ్చిపడ్డ అవకాశం. మరోపక్క అదే కుర్చీ, అలవాటైన విసుగు. అభికి అంతా అయోమయంగా ఉంది.

ఇంటికి డ్రైవ్ చేస్తూ, ఆప్త మిత్రుడితో మాట్లాడితే, “ఇవన్నీ పెట్టుకోకురా నాయనా, తలనొప్పి! జాబ్ ఉంటే సెక్యూరిటీ! ఎలా పనిచేసినా వేళకి పేచెక్ వచ్చి పడుతుంది,” అని తన ఉద్యోగం పోయినట్టు భయపడ్డాడు. అభి విని ఊరుకున్నాడు.

అదే విషయం అతని భార్య స్వప్నకి చెబితే, “అయితే మాట్లాడి చూడండి,” అని ప్రోత్సాహకరంగానే మాట్లాడింది.

*

ఆసక్తి ఉందని కార్తీకి చెప్పగానే మీటింగ్ ఏర్పాటు చేసాడు.

అభి, ఇంటిగ్రల్ యజమాని, రేని మారికోపా కౌంటీ దగ్గర స్టార్‌బక్స్‌లో కలుసుకున్నాడు. మనిషి పొడుగ్గా, జీన్సు, స్పోర్ట్స్ జాకెట్‌తో హుందాగా ఉన్నాడు.

ఇద్దరూ కాఫీ తెచ్చుకుని కూర్చోగానే, రే తన పరిచయం చేసుకున్నాడు, “ఈ దేశానికి శరణార్థిగా వచ్చాను. అర్ధరాత్రిదాకా రెండు చోట్ల పనిచేస్తూ, స్కాలర్‌షిప్‌తో కాలేజీ పూర్తిచేశాను. తర్వాత ఈ కంపెనీ పెట్టాను,” అని తను పడ్డ ఇబ్బందులు ఒక్కొక్కటీ చెబుతూ అభిని గమనిస్తున్నాడు.

రోజూ మానిటర్ వెనుక మొహం దాచుకునే అభికి ఇదో కొత్త అనుభవం. తన వంతు వచ్చేసరికి లింక్డ్ఇన్‌పై చెవులు రిక్కించి విషయాలు తప్ప చెప్పడానికి ఏమీ తోచలేదు.

హాబీల గురించి మాట్లాడుతూ రే డేగలతో చిన్న జంతువులని వేటాడే ఫాల్కనీ అంటే తనకి ఇష్టమని, వారసత్వంగా వచ్చిందని చెప్పాడు.

అభి రోజూ ఆఫీసులో మోహం తిప్పుకునే కొలీగ్స్‌కి భిన్నంగా ఉన్నాడని అనుకున్నాడు. అతనికి గడ్డి కోసే హ్యూగో, తలొంచుకుని ఇల్లు శుభ్రం చేసే మరిసా కళ్ల ముందు కదిలారు. ఈ దేశం ముమ్మాటికీ ఇమ్మిగ్రంట్ కష్టంతో నడుస్తుందనే అభిప్రాయం మరింత బలపడింది.

“ఇది కష్టమైన ప్రాజెక్టు, కొత్త టెక్నాలజీ. మంచి టీం కోసం చూస్తున్నాము,” అని లాప్‌టాప్ తీసి వివరాలు (స్లైడ్స్) చూపించాడు.

కార్తీ తన గురించి ఏం చెప్పాడో తెలియదు కనుక అభి గొంతు పెంచక తప్పలేదు.

“మీరు కావాల్సిన టెక్నాలజీ కొత్తదైనా, మాకు మంచి అవగాహన ఉంది, అనుభవం కూడా ఉంది,” అని తనకి కొత్త టెక్నాలజీపై ఉన్న అభిరుచి చెబుతుంటే రే చురుకుగా గమనించాడు. మధ్యలో ఆపి లోతైన ప్రశ్నలు వేసాడు. అభికి రెండు గంటలు తెలియకుండా గడిచిపోయాయి.

“ఈ మీటింగ్ ఒకరినొకరు తెలుసుకోవడం మాత్రమే! మాకు ఇంకా ఎన్నో ప్రాజెక్టులు రానున్నాయి.

మరొక్క విషయం, మీరు మాకేం కొత్త కాదు, మాతో ఎందరో ఇండియన్ వెండర్‌లు పనిచేస్తున్నారు.” అని చేతులు కలపగానే అభికి మొహం వెలిగిపోయింది.

వెనక్కి తిరిగొచ్చాకా, మాటిమాటికీ ఈమెయిలు చూసుకునేవాడు. అనుకున్నవి జరగకపోవడం అతనికేం కొత్త కాదు. మళ్లీ ఆఫీసు ఇరుకు తప్పదనుకోగానే ఓ రాత్రి బరువైన ఈమెయిలు వచ్చింది. అది తెరుస్తుంటే అతని చేతులు చల్లబడ్డాయి.

భార్య స్వప్నతో కలిసి ఇంటిగ్రల్ పంపిన కాంట్రాక్టు చదివారు. ఆ రాత్రి అతనికి నిద్ర పట్టలేదు.

కాంట్రాక్టులో కొన్ని క్లాజులు అస్పష్టంగా అనిపించడంతో కార్తీకి వెంటనే మెసేజీ పెట్టాడు. అతను ఇంటిగ్రల్‌తో నేరుగా మాట్లాడమని చెప్పాడు. అభి అడగడానికి తడబడుతుంటే, స్వప్న పూనుకుని ఎక్కడెక్కడ కాంట్రాక్టు సవరించాలో తెలియజేస్తూ పెద్ద మెయిలు ఇంటిగ్రల్‌కి పంపింది.

ఇంటిగ్రల్, ఇదే కాంట్రాక్టుతో ఎందరో వెండర్‌లు పనిచేస్తారు, మార్పులు కుదరవని తెగేసి చెప్పింది.

ఆ జవాబు స్వప్నకి నచ్చకపోయినా అభి కోసం అడ్డు చెప్పలేదు. అభి కాంట్రాక్టుపై సంతకం చేసాడు.

*

కొత్త కంపెనీకి ప్రతిభ కలిగినవారు పెట్టుబడి. కానీ వారిని వెతికి పట్టుకుని, చేర్చుకోవడం సులువైన పని కాదు. అభికి పరిచయస్థులతో మాట్లాడడం తప్ప వేరే మార్గం తోచలేదు.

ఆ మధ్యనే కంపెనీ నుంచి తొలిగించబడ్డ దేవ్‌ని కలిసాడు. దేవ్ మంచి ప్రోగ్రామర్ కానీ దుడుకు స్వభావం వలన ఉద్యోగం పోగొట్టుకున్నాడు. పలకరింపులు పూర్తికాగానే అభి అసలు విషయంలోకి దిగాడు.

“నా చేతిలో మంచి ప్రాజెక్టు ఉంది. ఇది సరిగ్గా చేయగలిగితే ఇంకా ఎన్నో అవకాశాలు వస్తాయి. నాకు మంచి టీమ్ కావాలి. అందుకే ఫోన్ చేసాను.”

దేవ్ మొహమాటంకొద్దీ వచ్చాడు తప్ప ఇవేవీ ఊహించలేదు. “ఏళ్లుగా కష్టపడి పనిచేసాను. ఐదు నిముషాలు మాట్లాడి బ్యాడ్జీ తీసుకుని పంపేశారు. నువ్వు గుర్తుంచుకుని ఫోను చేసావు, చాలా థాంక్స్! కానీ ఫ్యామిలీ దృష్ట్యా ప్రస్తుతం ఎలాంటి రిస్కు తీసుకోలేను. సారీ!” అని ఇబ్బందిగా చెప్పాడు.

ముందే ఇలాంటి సమాధానం వస్తుందని ఊహించాడు.

“రిస్కు ఎక్కడ లేదో చెప్పు? పెద్ద కంపెనీలో గుర్తింపు ఉండదు. ఓ రోజు ఏదొక కారణం చెప్పి పంపించేస్తారు. అదే స్టార్టప్ అంటే ఇష్టమైన పని చేసే స్వేచ్ఛ ఉంటుంది, చుట్టూ మనలాంటి టీమ్ ఉంటుంది. రిస్కు కూడా ఉంటుంది. అనామకుడిగా బ్రతకడమా? లేక ఇష్టమైన పని చేస్తూ జీవించడమా?” అని ఉన్నది ఉన్నట్టుగా చెప్పాడు.

“కానీ నువ్విప్పుడే మొదలుపెట్టావు.”

“ఇంకా పూర్తిగా మొదలుపెట్టలేదు,” అని ప్రాజెక్ట్ ప్లాను ఎదురుగా పెట్టాడు. వారు పనిచేసే ఫీల్డ్ ఎంత ఎదుగుతుందో ప్రొజెక్షన్ కూడా చూపించాడు.

“నా దగ్గర ఏ దాపరికం ఉండదు. నేను ఉద్యోగం ఇవ్వడానికి పిలవలేదు. పార్టనర్ కోసం చూస్తున్నాను. అంతా సర్దుకున్నాకా స్టాకు వివరాలు మాట్లాడుకుందాము,” అన్నాడు.

కాసేపు మాట్లాడాకా, దేవ్ నవ్వి చేతులు కలిపాడు.

ఆ తర్వాత మాట్లాడినవారితో ఇద్దరూ ఒకే నరేటివ్ ఇచ్చి కొందర్ని చేర్చుకున్నారు.

పక్కన చురుకైన టీం, పనిలోని వేగం అంటుకోవడంతో అభిలోని మనిషి ఒక్కసారిగా బయటపడ్డాడు. ఇప్పుడు పలకరిస్తూ, నవ్విస్తూ కొత్త మనిషిలా అనిపించాడు.

అభి కంపెనీని ఆజమాయిషీ చేయడానికి ఇంటిగ్రల్ కార్ప్ లీనా అనే మానేజర్‌ని నియోగించింది. తరచుగా జూమ్ మీటింగ్‌లలో కలుస్తుండడంతో ఇద్దరి మధ్యనా మంచి స్నేహం ఏర్పడింది. మొదటి విడత డెలివెరబుల్ పంపగానే పనితనాన్ని మెచ్చుకుంటూ లీనా పొడుగాటి మెయిల్ పంపింది.

సాఫీగా సాగుతున్న ప్రాజెక్టు కాస్తా ఓ కొలిక్కి రాగానే ఇంటిగ్రల్ వైఖరి మారింది. ముందు అనుకున్నట్టుగా కాకుండా పని తొందరగా పూర్తి చేయమని వత్తిడి పెట్టారు.

దేవ్ పని ఆపేస్తామని బెదిరించమన్నాడు కానీ, ధైర్యం సరిపోక అభి గొడవని పొడిగించలేదు. ఈ మినహాయింపులు అభి పుట్టించలేదు, కానీ ఎలా బయటపడాలో చేతకాక టీంతో ఆపకుండా పనిచేయించడంతో అందరికీ సొంత వాతావరణం అన్న భావం పోయింది.

మొదట్లో ఇంటిగ్రల్ కార్ప్ పేమెంట్లు టంచనుగా వచ్చేవి. బ్యాంకు బాలన్స్ పెరగడం చూసి బిజినెస్ అంటే ఇంతేనా అనుకున్నాను. రానురాను పేమెంట్లు నెమ్మదించాయి. తర్వాత ఉన్నట్టుండి ఆగిపోయాయి. ప్రాజెక్టు కూడా పూర్తి అయింది.

ఎన్ని మెయిల్స్ పంపినా, కాల్స్ చేసినా జవాబు లేదు.

ఒక కంపెనీ నడపాలంటే టెక్నాలజీ తెలిస్తే సరిపోదని అభికి ఆలస్యంగా తెలిసింది.

*

న్యూవర్క్ ఎయిర్‌పోర్ట్, న్యూ జెర్సీ, అర్ధరాత్రి.

అభికి అతనికి తెలిసిన అమెరికా వెచ్చగా, అందంగా అమర్చినట్టుగా ఉండేది. ఇప్పుడు విదిలించిన కలైడోస్కోప్‌లోని దృశ్యంలా అస్తవ్యస్తంగా ఉంది.

ఇన్ ఉమ్ర్ సి లంబీ సడ్కోన్ కో,

*మంజిల్ పె పహుంచ్‌తే దేఖా నహీం...*

అలవాటు లేక ఆవలిస్తున్నాడు. ఎదురుగా నలిగిన కాఫీ కప్పు, నాలిక మొద్దుబారిపోయింది. జాకెట్ సర్దుకుని టెర్మినల్ వైపు చూసాడు, ప్రయాణీకులు ఇబ్బందిగా బయటపడుతున్నారు. సెల్ తెరిచి పాత మెసేజ్‌లు తిరగేస్తున్నాడు–

దేవ్ నుండి తాజా బెదిరింపు, అప్‌డేట్లు లేక లింక్డ్ ఇన్ బోసిపోయిందని అభిమాని అలక.

అతని భార్య స్వప్న, 'ఎప్పుడూ పరధ్యానంగా ఉంటున్నావు,' అంటుంది. మగాడు నిస్సహాయంగా ఉన్నానని ఎలా చెబుతాడు? ఇదంతా ఆపేసి ఏదైనా ఉద్యోగం వెతుక్కోమంటుంది. అతను ఎంత లోతుగా కూరుకున్నాడో ఆమెకి అంచనా లేదు, చెప్పి భయపెట్టడం అతనికి ఇష్టంలేదు.

సెల్ ఫోన్ వింత ధ్వని చేసింది.

తీసి చూసాడు, రే.

"గుడ్ ఈవినింగ్, మై ఫ్రెండ్!"

తేరుకుందుకు ఓ క్షణం పట్టింది.

"మీరు మెసేజెస్ పంపించారని లీనా చెప్పింది."

"సారీ! అంటే, చాలా అమౌంట్ పెండింగ్‌లో ఉంది."

"ఏవో రకరకాల ఇష్యూస్... మన బిజినెస్, తెలిసిందేగా?"

'ఆర్కిటెక్ట్‌ని కాస్తా ఊబర్ డ్రైవర్‌ని చేసావు...' అని కసిగా రాసి చూసుకున్నాడు,

వెంటనే మార్చి, "ఐ కెన్ అండర్‌స్టాండ్!" అని పంపాడు.

తను ఎదురుచూస్తున్న ఊబర్ పాసెంజర్ ఎక్కడున్నావంటూ టెక్స్‌ట్ పంపాడు.

ఓ క్షణం ఆలోచించి, రైడ్ కాన్సిల్ చేసాడు. వెంటనే ఎయిర్‌పోర్ట్ నుండి బయటపడి కాస్త దూరంగా రోడ్డు పక్కన ఆపాడు. గుండె వేగంగా కొట్టుకుంటోంది.

సెల్ తీసి చూస్తే, "ఒకే, పాయింట్‌కి వస్తాను. మీకో ఆఫర్ ఇవ్వగలను!"

ఇంకేం ఆలోచించకుండా, "చాలా థాంక్స్!!" అని పంపాడు.

"ఫిఫ్టీ తౌజన్డ్ పంపిస్తాను, ఫైనల్ సెటిల్‌మెంట్!! నేను పంపే డాక్యుమెంట్‌పై సంతకం చేసి పంపండి."

స్క్రీన్ మసకగా అనిపించి కళ్లు నులుముకుని చూసాడు, స్పష్టంగా అదే అంకె!

వేళ్లు తడబడుతుంటే టైపు చేసాడు, "అదేంటి? అది మాకు ఇవ్వాల్సిన దాంట్లో ఫైవ్ పర్సెంట్ కూడా కాదు!" అని ఆతృతగా స్క్రీను వంక చూసాడు.

"సర్! నేను ఇంతే ఇవ్వగలను. మీకు సరిగ్గా నిముషం గడువు ఇస్తున్నాను. నిర్ణయం చెప్పండి..."

"ఫిఫ్టీ అంటే వదిలేసుకోవడంతో సమానం!!" అని పెద్ద అక్షరాలతో పంపుతుంటే అతనికి అక్షరాలు ముద్దగా కనిపించాయి.

"సర్! ఆఫర్ కాన్సల్. గుడ్ బై!"

"క్విక్ కాల్ ప్లీజ్," అని పంపి స్క్రీను కేసి చాలా సేపు చూసాడు... ఏ జవాబూ లేదు.

చుట్టూ బరువైన నిశ్శబ్దం.

ఆరు నెలలుగా అహం చంపుకుని ఎన్ని మెసేజీలు పంపినా, మిస్డ్ కాల్స్ ఇచ్చినా ఏ జవాబూ లేదు. ఇప్పుడిలా ఎంగిలి మెతుకులు విసిరాడని తల వెనక్కి వాల్చాడు.

*

లైబ్రరీ వాలంటీర్ ఆడం తెల్లటి గడకర్రకి వదులు చొక్కా చుట్టినట్టు ఉంటాడు.

రిటైర్మెంట్ తీసుకున్నాకా అక్కడ చేరాడని అభికి చూచాయగా తెలుసు. కౌంటర్ ఖాళీగా ఉంటే పుస్తకంలో మునిగిపోతాడు. మనిషి ఎదురుపడితే ఓ పట్టాన వదలడు.

అదీ దేశీలు కనిపిస్తే ఇక చెప్పలేము– నేనోసారి మా మిషనరీ తరఫున ఇండియాకి వచ్చాను, తాజ్ మహల్ చూసాను, బొంబాయి చాలా బావుందని చెప్పినవే చెబుతాడని అభి భయం.

అదృష్టంకొద్దీ ఆడం కౌంటర్ హడావిడిలో ఉండడం చూసి మెల్లిగా జారుకున్నాడు.

అక్కడ ఉన్నంతసేపూ చదువుతూ, కంప్యూటర్ బ్రౌస్ చేస్తూనే ఉన్నాడు. అన్నీ ఏదో దారి చూపించినట్టే చెప్పి చివరగా అటర్నీలు మన భయంతో ఆడుకుంటారు కనుక మన జాగ్రత్తలో మనం ఉండాలని ముగించాయి. ఏవో అక్కడక్కడా పనికొచ్చే ముక్కలు ఏరుకున్నాడు కానీ ఎక్కడ వేసిన గొంగళిలానే ఉంది.

అంతా సాఫీగా సాగుతుంటే ఆలోచనలు ఎక్కడో ఉంటాయి. అదే ఊబిలో కూరుకుంటే, ఎలా బయట పడాలా అని ఆలోచిస్తారు.

లాప్‌టాప్ మూసి వెళుతుంటే ఎదురుగా రెస్ట్‌రూమ్ నుంచి వస్తూ ఆడం కనిపించాడు.

నవ్వుతూ దగ్గరకొచ్చి, "మిత్రమా, ఎలా ఉన్నావు? మొహం చాటేస్తున్నావా?" అని పలకరించాడు.

"అయ్యో అదేం లేదు, మీరు హడావిడిగా ఉన్నారని ఇబ్బంది పెట్టలేదు."

"ఊరికే ఆటపట్టిస్తున్నాను, ఈ సందడి తప్ప మాకే ముంటుంది. అంతా ఒకేనా? పుస్తకం దొరకకపోతే చెప్పండి, చిటికెలో తెచ్చిస్తాను," అని కౌంటర్ దగ్గరకి నడిచాడు.

"ఏదో చిన్న లీగల్ రెఫెరెన్సు కోసం వచ్చాను," అని తప్పక వెంట నడిచాడు.

"ఇంటరెస్టింగ్! ముసలి అటర్నీని ఎదురుగా పెట్టుకుని రెఫరెన్సు అంటారా?" అని చేతికర్ర పక్కన పెట్టి కౌంటర్‌కి చేరుకున్నాడు.

ఆడం పబ్లిక్ డిఫెండర్‌గా రిటైరయ్యాడని చెప్పాడు. అభి చెప్పిందంతా విని, కాంట్రాక్టుకి సంబందించిన ప్రశ్నలు వేసాడు.

"నువ్వు రెండు వైపులా ఇరుక్కున్నావు. బాకీ పడ్డవాళ్లు వదలట్లేదు, నీకు ఇవ్వాల్సిన వాడు ఇవ్వట్లేదు. రెండూ కలిపి చూస్తే భూతద్దంలోంచి చూసినట్టుగా ఉంటుంది. డిప్రెసింగ్‌గా ఉంటుంది. ఎన్నో కేసులు చూసాను."

అలవాటు ప్రకారం ఆడంని తప్పించుకుని వెళ్లి ఉంటే ఏం జరిగేదో అనుకున్నాడు.

"నువ్వు ఇవ్వాల్సిన దాని గురించి మాట్లాడదాము. ఈ డెట్ కలెక్టర్లు పరమ దుర్మార్గంగా ఉంటారు. నేను చూసిన కేసులో ఫ్యునరల్ బిల్ కట్టలేదని సమాధులు తవ్వుతామని బెదిరించారు. ఇంకొందరు పిల్లలను కస్టడీ లోకి తీసుకుంటానని, పెంపుడు జంతువులను చంపేస్తా నని ఇలా రకరకాల భయాలు పెడతారు. వారికి తగిన శిక్ష పడిందనుకో... ఎనీ వేస్, ఆ వేధింపులు ఇల్లీగల్! వాటిని ఖాతరు చెయ్యకు..." అని కౌంటర్ మీదున్న పుస్తకాలని సర్దుతున్నాడు.

పెద్ద భారం దించినట్టు అభి మొహంలో వెలుతురు.

"నీ క్లయింట్ ఏ జవాబూ ఇవ్వట్లేదు కనుక వారిని డిఫాల్ట్ అంటారు, నీకు కోర్టుని ఆశ్రయించడం తప్ప వేరే దారిలేదు," అని నిక్కచ్చిగా చెప్పాడు.

తాను ప్రత్యక్షంగా ఏమీ చేయలేకపోయినా ఏదైనా సలహా కావాలంటే వెంటనే వచ్చి మాట్లాడమన్నాడు. కౌంటర్ దగ్గర రద్దీ పెరగడం చూసి అభి పక్కకి తప్పు కున్నాడు.

కాసేపటికి అభి బయలుదేరుతుంటే, ఆగమని వెనకాలే వచ్చి, ఫోనులోంచి కొన్ని వివరాలు తీసిచ్చాడు.

*

సముద్రాన్ని సమీపిస్తున్నకొద్దీ అలల అలజడి

పెరిగినట్లు, కోర్టు వ్యవహారం అంటే అభికి దడగా ఉంది. మరి పెరిగిన వాతావరణం అలాంటిది. ఇక తప్పేది లేదని, లైబ్రరరీ ఆడం సూచించిన అటర్నీలకి తన వివాదపు వివరాలు జత చేసి పొడుగాటి ఈమెయిలు పంపాడు.

ఈమెయిలు పంపిన క్షణం నుండి మాటిమాటికీ సెల్ తెరిచి చూసుకున్నాడు.

ఇక ఉండబట్టలేక, మర్నాడు భార్య స్వప్న వింటుండగా ఒక్కొక్కరికీ ఫోను కలిపాడు.

మొదటి అటర్నీ, "అసలు కాంట్రాక్టు చదివే సంతకం చేసారా? (కళ్లు మూసుకుని చేసారా?) అంతా వన్ సైడెడ్‌గా ఉంది," అని సూటిగా అడిగేసరికి తడబడ్డాడు.

"అంటే... ఇంటిగ్రల్ మొదటి క్లయింట్ అని కొన్ని క్లాజులు చూసీచూడనట్టు వదిలేసాను..." అని నసిగాడు.

"కొన్ని క్లాజులు!!," అని గొంతు సవరించుకున్నాడు. "అయితే ఇంకో చిన్న క్లాజు చెప్పాలి, ఇది మారికోపా కౌంటీ, ఆర్బిట్రేషన్ కేసు, అంటే ఇరుపక్షాలూ మధ్యవర్తిని ఒప్పుకుంటేనే కేసు కదులుతుంది. మనం ఎవరిని ఎంపిక చేసినా ఇంటిగ్రల్ ఒప్పుకోదు, సాగదీస్తుంది."

"మరి నేనిచ్చిన ఎవిడెన్స్ సరిపోవా?" అంటుంటే అతని గొంతు సన్నగా వణికింది.

"మంచి పాయింట్ చెప్పారు! మనం అంతదాకా రావాలంటే మీరు న్యూ జెర్సీ నుండి మూడువేల మైళ్లు మాటిమాటికీ ఫీనిక్స్ రావాలి, ఇంకా ఏదైనా అద్భుతం కూడా జరగాలి. ఎలా చూసినా మీరు దీంట్లోంచి బయటపడడం కష్టమే!"

"కష్టమనే కదా, మీ దగ్గరకి వచ్చాను."

అలా అడగడం నచ్చనట్టు, "ఎనీవేస్, మా అసిస్టెంట్ అడ్వాన్స్ వివరాలు పంపుతుంది," అని టక్కున పెట్టేసాడు.

ఇంకో అటర్నీతో మాట్లాడితే, "ఇంటిగ్రల్ కేసుని తీవ్రంగా ప్రతిఘటిస్తుంది. పైగా ఈ ఆర్బిట్రేషన్ తలనొప్పొకటి! అవన్నీ దాటుకుని వెళ్లినా మీ పని సక్రమంగా చేయలేదనో లేక సమయానికి పని పూర్తిచెయ్యలేదనో చూపి కేసు కొట్టేసేలా చేస్తారు. మీ డాక్యుమెంట్లు పూర్తిగా పరిశీలించాలంటే అడ్వాన్స్ పంపండి," అన్నాడు.

ఆడం పేరు చెబితే అటర్నీలు అక్కున చేర్చుకుంటారని ఆశించాడు, అంచనాలు తారుమారవడంతో డీలా పడిపోయాడు. ఇక ముందుకి కొనసాగలేక, ఆలన్ అనే అటర్నీకి మెయిలు పంపి కంప్యూటర్ మూసాడు.

❋

"అదేంటి, అలా రాగానే ఫోను కట్టేస్తున్నారు, ఏదైనా అవసరమైన కాల్ వస్తే?" అని అడిగింది స్వప్న.

"ఆపకుండా బిల్లు కట్టమని బెదిరింపులు, ఏం చెయ్యను?," అంటూ మెయిల్ బాక్స్ నుంచి తెచ్చిన బొత్తిని టేబుల్‌పై పెట్టాడు, అవి మిగతావాటితో కలిసిపోయాయి.

వాటిని చూస్తూ, ఉచ్చు అన్నివైపులా ఒకేసారి బిగుసుకుందని నిట్టూర్చాడు.

కంప్యూటర్ ముందు కూర్చుని, "నువ్వేమీ టెన్షన్ పడకు, పాటలు వింటూ నడుపుతుంటే ఊబర్ సుఖంగా ఉంది. ఓ వందేళ్లు నడిపి అప్పులు తీర్చేస్తాను," కిచెన్‌లో ఉన్న స్వప్నకి వినపడేలా చెప్పాడు.

స్వప్న నవ్వుతూ టీ తెచ్చింది.

"ఈ రోజు మొత్తానికి కార్తీ దొరికాడు. పొరపాటున ఇంటిగ్రల్ బ్యాంక్రప్సీ పెడితే ఏమీరాదు. ఏదైనా సెటిల్‌మెంట్ అంటూ వస్తే మారుమాట్లాడకుండా ఇచ్చింది తీసుకోమని సలహా ఇచ్చాడు. వాడికి రే ఆఫర్ ఇచ్చాడని చెప్పలేదు. కాంట్రాక్టు నేనొక్కడినే సంతకం చేసినట్టుగా ఉంది," అని బలహీనంగా నవ్వాడు.

స్వప్న బయటకి చెప్పదు కానీ సాయంత్రాలు టీ తాగుతూ టీవీ చూడడం, పిచ్చాపాటీ కబుర్లతో తేలికగా ఉండేవని పాత రోజులని తలచుకుంది. అంతా తన ప్రోత్సాహం వలనే జరిగిందని గిల్టీగా కూడా ఉంది, కానీ ఎలా సాయపడాలో తెలియని సందిగ్ధత.

"అన్నట్టు మర్చిపోయాను. మధ్యాహ్నం ఆలన్ అనే అటర్నీ ఏదో పంపాడు," అని చదివి వినిపించాడు.

"దగ్గర బంధువు ఫ్యునరల్‌కి వెళ్లడంతో బీజీగా ఉన్నాను. మీరు పంపిన డాక్యుమెంట్లు పూర్తిగా పరిశీలించాను. అలానే ఇంటిగ్రల్ కార్ప్ గురించి వాకబు

చేసాను. ఏం చెయ్యాలో ఫోన్‌లో వివరంగా మాట్లాడు కుందాం. ఆడంని కలిస్తే అడిగానని చెప్పండి. గుడ్ నైట్!"

"నీకు ఓపిక ఉంటే మాట్లాడు," అని లేచి సోఫాలో వాలిపోయాడు. క్షణంలో నిద్రలోకి జారిపోయిన అభిని జాలిగా చూసింది.

స్వప్న మెసేజీ పెట్టిన కాసేపటికి ఆలన్ ఫోన్ చేసాడు, ఆ మాటలకి అభి నిద్రలోంచి లేచాడు.

"మరోలా అనుకోకండి, మీ కేసు వింతగా ఉంది. రే పూర్తి పేరు రయీద్ ఒబైద్. ఆర్మీకి మనుషుల సరఫరా నుండి సాఫ్ట్‌వేర్ దాకా ఎన్నో వ్యాపారాలు చేస్తున్నాడు. అమెరికాలో ఎన్నో చోట్ల ఆఫీసులు ఉన్నాయి," అని చెప్తుకుంటూ వచ్చాడు.

ఆలన్ చెప్పిన వివరాలు అభికి తెలిసే అవకాశం లేదు, తెలిస్తే ఎప్పుడో ఆశలు వదులుకునేవాడు.

"నిజానికి మిమ్మల్ని తిప్పించుకోవడం అతనికి అనవసరం," అని ఇంకో ఫోను మ్రోగడంతో, "వన్ మినిట్, ప్లీజ్!" అని ఫోను మ్యూట్ చేసాడు.

కాసేపటికి అలెన్ లైన్‌లోకి వచ్చాడు, "కేవలం ఐదేళ్లలో ఇంతగా ఎదిగాడంటే ఆశ్చర్యంగా ఉంది. ఇలా రాణించినవారు, తాము ఏం చేసినా చెల్లుతుందని అను కుంటారు. అనుభవంతో చెబుతున్నాను," అనగానే అభి కలగజేసుకుని అర్ధరాత్రి ఇచ్చిన ఆఫర్ సంగతి చెప్పాడు.

"ఇక అసలు విషయానికి వస్తే, ఇంటిగ్రల్ టెక్, ఇంటిగ్రల్ సొల్యుషన్స్... ఇలా అతి దగ్గర పేరున్న అనేక కంపెనీలు రయీద్ పేరు మీదనే ఉన్నాయి. కానీ మీ కాంట్రాక్టులో ఉన్న ఇంటిగ్రల్ కార్ప్ అనే కంపెనీ ఫీనిక్స్‌లో రిజిస్టర్ కాలేదు. అంటే, చట్టపరంగా మీ కాంట్రాక్టు చెల్లదు," అన్నాడు.

ఒక్కసారిగా అభి గుండె జారిపోయింది. "అంటే ఏమీ చెయ్యలేమా?" అని తడబడ్డాడు.

ఆలెన్, "అసలు కంపెనీ సరైనదా కాదా తెలుసు కునే సంతకం చేసారా?" అని అడిగాడు.

మళ్లీ అదే ప్రశ్న!! జవాబు చెప్పనని అరవాలను కున్నాడు.

గొంతు సవరించుకుని, "నా క్లోజ్ ఫ్రెండ్, కార్తీ పరిచయం చేసాడని పట్టించుకోలేదు," అని నెమ్మదిగా అడిగాడు.

"ఏం ఫర్వాలేదు. ఓ పథకం ప్రకారం తప్పుడు కాంట్రాక్టు ఇచ్చారని ఫ్రాడ్ కేసు పెడదాం."

ఇద్దరూ ఏమీ మాట్లాడకుండా విన్నారు.

"మీరు సక్రమంగా ప్రాజెక్టు పూర్తి చేసినట్టు ఎవిడెన్స్ ఉంది కనుక ఇతర ఇబ్బందులు తలెత్తకుండా, పనికి ప్రతిఫలం ఇచ్చి తీరాలనే 'క్వాంటమ్ మెరువెట్' కూడా పెడదాం," అన్నాడు.

ఫీజు వివరాలు చెప్పి తనతో కొనసాగాలంటే త్వరగా తెలియజేయమని సెలవు తీసుకున్నాడు.

*

అభికి ఓ గుర్తు తెలియని నంబర్ నుండి ఫోన్ వచ్చింది, ఎత్తితే లీనా. తాను ఇంటిగ్రల్ వదిలేసానని చెప్పింది. ఆ రోజు ఆఫీసులో జరిగినదానికి గిల్టీగా ఉందని చాలా సేపు మాట్లాడింది.

"ఇదంతా జరగడానికి కారణం ఎవరో తెలుసా?" అని అడిగింది.

"ఎలా తెలుస్తుంది? అదే ప్రశ్న మా అటర్నీ కూడా ఎన్నోసార్లు అడిగాడు."

"మేము ఫ్లోరిడాలో ఉన్నప్పుడు ఇంటి వెనుక మడుగులో మొసళ్లు తరచుగా కనపడేవి, భయపడి అసోసి యేషన్‌కి చెబితే పెద్దగా పట్టించుకోలేదు. నొక్కి అడిగితే, ఆనిమల్ కంట్రోల్ వారిని పిలుస్తాము, వాళ్లు పట్టి ఎక్కడో దూరంగా వదిలిపెడతారు. వర్షాలు పడగానే తిరిగి ఇక్కడికే వస్తాయి, ఏంలాభం? వాటికి మనమంటే భయం, మనం ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. అదే ఫోటోలూ అంటూ దగ్గరికి వెళితే, భయం పోతుందని చెప్పారు."

అతనికి ఇవన్నీ ఎందుకు చెబుతోందో అర్థం కాలేదు.

"సరైన స్కిల్ దొరక్క ప్రాజెక్టు చతికిలపడితే కార్తీ మీ దగ్గరకి వచ్చాడు. ఇంకాస్త ఆలస్యమయితే ఇంటిగ్రల్‌కి భారీ పెనాల్టీలు పడేవి."

"పెనాల్టీ సంగతి తెలియదు కానీ టెక్నాలజీతో ఇబ్బంది పడినట్టు ముందే చెప్పాడు."

"ఎందుకు చెప్పడు, ఇద్దరికీ మంచి గాల్ఫ్ స్నేహంతోపాటు ఎన్నో లావాదేవీలు ఉన్నాయి. అది అక్కడితో ఆగితే బావుండేది."

"అవునా?" అని ఆశ్చర్యం నటించాడు కానీ బిజినెస్‌లో ఇవన్నీ మామూలేనని అతనికి తెలుసు.

"ఇక్కడికి ఎన్నో దేశాల నుండి వస్తారు. ఒకరంటే ఇంకొకరికి పెద్దగా తెలీదు. అదీ ఒకందుకు మంచిదే! అయితే మీ బలహీనతల గురించి కార్తీ రేకి తరచుగా చెప్పేవాడు. ఇంటిగ్రల్ దివాలా తీస్తుందని పుకారు పుట్టిస్తే, అంతా కాళ్ల బేరానికి వస్తారని చెప్పాడు. ఇంకా ఎన్నో విషయాలు విన్నాకా రేకి మీరంటే తేలికభావం ఏర్పడింది. అసలే వేటంటే ఇష్టపడతాడు. ఇంత మంచి ఎర దొరికితే వదులుతాడా? అదే ధోరణి అందరి మీదా చూపిస్తుంటే వదిలేసాను," అని చెప్తుంటే అభి మతి పోయినవాడిలా విన్నాడు.

ఎంతకీ తెగని ఖాళీ ఒక్కసారిగా పూడిపోయింది.

ఆ రాత్రంతా ఆలోచిస్తూనే ఉన్నాడు, ఎవడైనా గట్టిగా మాట్లాడితే సూటిగా చూడ లేను, ఇంకొకడు తోలుబొమ్మలా ఆటాడిస్తే, చేతులు జోడించి వేడు కుంటాను, తప్పించి తిరగడం తప్ప ఎదిరించలేను– ఇలా తనని తాను ఏవగించుకుంటూ కూర్చునే తీరిక లేదు. అతనిలో తెలియని తెగింపు ఆవహించింది.

ఇక ఇది డాలర్ల సమస్య కాదని నిశ్చయించుకున్నాడు. మర్నాడు ఇద్దరూ ఆలన్‌తో జరిగిన సంభాషణ రివ్యూ చేసుకున్నారు.

అతను మిగతావారిలా భయ పెట్టలేదు. పంపిన వివరాలు చదివి కీలకమైన లొసుగుని పసిగట్టాడు. అడ్వాన్స్ పంపితే అసలు విషయం చెబుతానని దాగుడుమూతలు ఆడలేదు.

తాను ఇంత దూరం వచ్చానంటే ఏవో మంచి నిర్ణయాలు కూడా తీసుకునే ఉంటాను. అవి గుర్తు తెచ్చుకుని అడుగువెయ్యక తప్పదు. నమ్మడమంటే ఎవరినో కాదు, నన్ను నేను నమ్మడమే అనుకున్నాడు.

పాత అభి తల వంచుకుని తప్పించుకునేవాడు, ఇప్పుడు చొరవగా ఎదురెళ్లడం చూసింది స్వప్న.

అభి కావాల్సిన ఫార్మాలిటీస్ పూర్తి చేసాడు. కేసు ఆలన్ చేతిలో పెట్టాకా, ఏం చెయ్యాలనే సంశయం తొలిగిపోయింది. ఇద్దరూ ఊపిరి పీల్చుకున్నారు.

కోర్టు నోటీసు పంపగానే రే పరువు నష్టం దావా వేస్తానని బెదిరించాడు. అభి ఖాతరు చెయ్యలేదు. ఆలెన్‌తో కలిసి వచ్చిన ప్రతీ మెయిల్‌కి పకడ్బందీగా జవాబు ఇచ్చారు.

వారం తిరక్కుండా అటర్నీ ఖర్చులతోపాటు పూర్తి బకాయి చెల్లించడానికి కేసు కోర్టు బయట సెటిలయ్యింది. ఆలన్ తన ఫీజు తీసుకుని మిగతాది పంపాడు.

ఆలన్ పంపిన కొరియర్ తెరుస్తుంటే అభి పొందిన తృప్తి లోపలున్న చెక్కు ఇవ్వలేదు. ❀



జలపతి & శ్రీ అట్లూరి

# సీక్వెల్సా... కాసేపు ఆగు... ఆలోచిద్దాం!



***ఒకప్పుడు సీక్వెల్ వస్తుందంటే అభిమానులకు పండగ. ప్రేక్షకుల్లో ఉత్కంఠ. పార్ట్-2పై క్రేజ్ ఆ స్థాయిలో ఉండేది మరి. కానీ ఇప్పుడు సీక్వెల్స్ పై ఆసక్తి తగ్గుతున్నట్టు కనిపిస్తోంది. ప్రేక్షకులే కాదు, హీరోలు కూడా పార్ట్-2 అంటే కాస్త వెనకాముందు ఆలోచిస్తున్నారు. అసలు ఎందుకీ పరిస్థితి వచ్చింది? భారీ అంచనాలతో రావాల్సిన సీక్వెల్స్, ఎందుకిలా నీరుగారి పోతున్నాయి?***

***కథ డిమాండ్ చేయడం వేరు, డిమాండ్‌ను కావాలని సృష్టించడం వేరు. బాహుబలి, కేజీఎఫ్ లాంటి సినిమాల విషయంలో కథ డిమాండ్ చేసింది. ఆ తర్వాత వచ్చిన చాలా సినిమాలను కేవలం కథ కోసం కాకుండా, మార్కెట్ కోసం, వసూళ్ల కోసం స్క్రీన్ ప్లే మార్చడం మొదలైంది. ఫలితంగా ప్రేక్షకులకు ఆకట్టుకునే సినిమాను అందించలేక పోతున్నారు. మొదటి భాగమే పేలవంగా తయారైనప్పుడు ఇక సీక్వెల్ ఎందుకొస్తుంది... వచ్చినా ప్రేక్షకులు ఎందుకు చూస్తారు... అందుకే పార్ట్-2కు ఇప్పుడు ప్రాధాన్యత తగ్గుతోంది.***

అసలీ సీక్వెల్స్ ట్రెండ్ మొదలవ్వడానికి కారణం బాహుబలి సినిమా. సరిగ్గా పుష్కరం కిందటి సంగతి. ప్రభాస్ హీరోగా, రానా విలన్‌గా ఓ పెద్ద కథ ఎత్తుకున్నాడు రాజమౌళి. షూటింగ్ కూడా మొదలుపెట్టాడు. రెండు షెడ్యూల్స్ తర్వాత ఈ సినిమా నిడివి తగ్గించడం అసాధ్యమనే విషయాన్ని గ్రహించాడు. పైగా అప్పటి పరిస్థితులకు తగ్గట్టు, ఒక్క సినిమాతో పెట్టిన పెట్టుబడిని వెనక్కు తెచ్చుకోవడం కూడా రిస్క్ అని భావించాడు. అందుకే షెడ్యూల్స్‌కు గ్యాప్ ఇచ్చాడు. మరోసారి కుటుంబసభ్యులంతా కూర్చొని మాట్లాడుకున్నారు. బాహుబలిని రెండు భాగాలుగా తీసుకురావడమే మంచిదనే నిర్ణయానికొచ్చారు.

స్వయంగా రాజమౌళి భార్య రమారాజమౌళి, రెండు భాగాలు అనే విషయాన్ని మీడియాకు లీకులివ్వడం మొదలుపెట్టారు. ఆ తర్వాత కొన్ని రోజులకు అధికారి కంగా ప్రకటించారు. అలా తెలుగు సినీచరిత్రలో ఓ కొత్త అధ్యాయానికి పునాదిరాయి పడింది. అది ఏకంగా ఓ ట్రెండ్ సెట్టర్‌గా మారుతుందని అప్పుడు మేకర్స్ ఊహించలేదు. కానీ అదే జరిగింది. *బాహుబలి* తర్వాత వరుసపెట్టి సీక్వెల్స్ ప్రకటించడం, రావడం చకచకా జరిగిపోయాయి. చివరికి పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే, ఓ పెద్ద సినిమా వస్తుందంటే అది రెండు భాగాలుగా రావాల్సిందే అనేంతలా ట్రెండ్ మారిపోయింది.

బాహుబలి పద్ధతినే అనుసరించి ఘనవిజయం అందుకుంది కేజీఎఫ్ సినిమా. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో యష్ హీరోగా తెరకెక్కిన కేజీఎఫ్ పార్ట్-1 అఖండ విజయం సాధించింది. దీంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా పార్ట్-2 కూడా తెరకెక్కించారు. మొదటిభాగం కంటే రెండోభాగం మరింత పెద్ద విజయాన్ని నమోదు చేసింది. తను ఈ సినిమాను 2 భాగాలుగా తెరకెక్కించడానికి *బాహుబలి* సినిమానే స్ఫూర్తి అనే విషయాన్ని నీల్ అంగీకరిస్తాడు.

అయితే ప్రతి సినిమాకు ఈ మేజిక్ జరగలేదు. ఆ తర్వాత వచ్చిన చాలా సినిమాలు బొక్కబోర్లా పడ్డాయి. దీంతో కొంతమంది హీరోలు పార్ట్-2పై ఆలోచనలో పడగా, మరికొంతమంది హీరోలు ఏకంగా పార్ట్-2 ప్రాజెక్టుల్ని రద్దు చేసుకున్నారు. ప్రభాస్, ఎన్టీఆర్ లాంటి హీరోలు సీక్వెల్స్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం మొదలుపెట్టారు. ఫలితంగా సీక్వెల్స్ అన్నీ లేట్ అవుతున్నాయి.

ఉదాహరణకు ప్రభాస్‌నే తీసుకుంటే, సలార్ విడుదలయ్యే సమయానికే, సీక్వెల్స్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం మొదలుపెట్టాడు ప్రభాస్. అందుకే ఇతర ప్రాజెక్టుల వైపు మళ్లి, సీక్వెల్స్‌ను వెనక్కు నెట్టడం మొదలుపెట్టాడు. ఎప్పుడో వస్తుందనుకున్న సలార్ 2 ఇంకా సెట్స్ పైకి రాకపోవడానికి ఇదే కారణం. *కల్కి 2898 ఏడి* విషయంలో కూడా ఇదే జరుగుతోంది. నిజానికి




సలార్, కల్కి సినిమాలు రెండూ పెద్ద హిట్టయాయి. కానీ వెంటనే సీక్వెల్స్ విడుదల చేస్తే ఫలితం ఎలా ఉంటుందా అనే అనుమానం హీరోతోపాటు అందర్లో ఉంది. అందుకే ఇంకాస్త గ్యాప్ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఫలితంగా ఈ రెండు సీక్వెల్స్ వెనక్కు వెళ్లాయి.. రాజాసాబ్, ఫౌజీ, స్పిరిట్ సినిమాలు ముందుకొచ్చాయి. *కల్కి 2, సలార్ 2* రిలీజ్ అయ్యేసరికి చాలా టైమ్ పట్టేలా ఉంది. దీనికితోడు తాజాగా రాజాసాబ్ సినిమాకు కూడా సీక్వెల్ ప్రకటించాడు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. *రాజాసాబ్-2* తెరపైకి రావాలంటే మినిమంలో మినిమం మరో ఐదేళ్లయినా పట్టొచ్చు.

బన్నీ కూడా సీక్వెల్స్ పై పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. పుష్ప సినిమా పెద్ద హిట్టయిన తర్వాత *పుష్ప-2* కోసం బన్నీతో పాటు యూనిట్ అంతా చాలా కష్టపడాల్సి వచ్చింది. భారీగా పెరిగిన అంచనాల్ని అందుకునేందుకు యూనిట్ కిందామీద పడింది. అందర్లో ఒకటే టెన్షన్. మొత్తానికి *పుష్ప-2*తో ఆశించిన విజయాన్ని అందుకున్నాడు బన్నీ. కానీ ఈ క్రమంలో తన అమూల్యమైన సమయాన్ని కోల్పోయాడు. మరో సీక్వెల్ కోసం ఇంత టైమ్ కేటాయించడం ఇప్పట్లో కుదిరేపని కాదని, స్వయంగా బన్నీనే గతంలో బయటపడ్డాడు. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్.

ఈ సినిమాను కూడా 2 భాగాలుగా చేయాల్సి వస్తే, పార్ట్-2 రిలీజవ్వడానికి మాత్రం చాలా టైమ్ పడుతుంది. ఈ విషయంలో ప్రభాస్‌నే ఫాలో అవుతాడు బన్నీ కూడా.

దేవర విషయంలో కూడా ఇదే జరుగుతోంది. ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కింది *దేవర*. విడుదలైన తర్వాత చాలా విమర్శలు ఎదుర్కొంది, కానీ ఆ సినిమా భారీ విజయాన్ని సాధించి, ప్రపంచవ్యాప్తంగా రూ. 450 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అయినప్పటికీ, ఎన్టీఆర్ *దేవర 2* ప్రారంభించడానికి ఎటువంటి అత్యుత్సాహం చూపించలేదు. సీక్వెల్ వస్తుందని అతడు పదేపదే చెబుతున్నప్పటికీ, అతని రాబోయే సినిమా మరో విధంగా ఉంది. *వార్ 2* తర్వాత అతను ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్ సినిమాను పూర్తి చేయడంపై దృష్టి పెడతాడు, ఇది జూన్ 2026లో రిలీజ్ అవుతుంది. ఆ తర్వాత, అతను త్రివిక్రమ్‌తో తన తొలి పౌరాణిక చిత్రాన్ని ప్రారంభిస్తాడు. పాత్ర కోసం సిద్ధం కావడానికి ఎన్టీఆర్ ఇప్పటికే మురుగన్ (కార్తికేయుడు) గురించి పుస్తకాలు చదవడం మొదలుపెట్టాడు. ఈ రెండు ప్రాజెక్టుల తర్వాత *దేవర 2* మొదలవుతుంది. అప్పటికి ప్రేక్షకుల్లో *దేవర-2*పై ఇంకా ఆసక్తి ఉంటుందా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

హరిహర వీరమల్లు పార్ట్-2పై కూడా చాలా సందేహాలున్నాయి. క్రిష్ దర్శకత్వం వహించిన *హరిహర వీరమల్లు* సినిమా పవన్ కళ్యాణ్ అత్యంత ఆలస్యమైన ప్రాజెక్టులలో ఒకటి. ఈ సినిమా కథలో పురోగతి లేకపోవడంతో నిరాశ చెందిన క్రిష్, ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నాడు. ఆ తర్వాత ఏఎం జ్యోతికృష్ణ సీన్‌లోకి వచ్చాడు. సినిమాను రెండు భాగాలు చేశాడు. అప్పటికే పూర్తయిన సినిమాకు, ఇంకొన్ని సన్నివేశాలు జోడించి, *హరిహర వీరమల్లు పార్ట్ 1* గా విడుదల చేశారు. విడుదల తర్వాత విమర్శలు తప్పలేదు. అతిపెద్ద విమర్శ ఏమిటంటే సినిమా అకస్మాత్తుగా ముగిసిపోయిందని, రెండవభాగంలో నిజమైన కథ లేదని అన్నారు చాలామంది. దీనికితోడు విజువల్ ఎఫెక్ట్స్ గురించి విమర్శలు మరొక అంశం. దీనిపై స్వయంగా పవన్ కళ్యాణ్ స్పందించాల్సి వచ్చింది. పార్ట్-2లో గ్రాఫిక్స్ పై జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన ప్రకటించారు. అయితే సినిమా ఘోరంగా విఫలమైంది. పార్ట్ 2 వస్తుందా అనేది పెద్ద ప్రశ్నగా మిగిలింది.

తాజాగా వచ్చిన కింగ్డమ్ పై కూడా ఇలాంటి అనుమానాలే మొదలయ్యాయి. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి కింగ్డమ్ సినిమాను 2 భాగాలుగా విభజించి వ్యూహాత్మక తప్పిదం చేశాడు. మొదటి సగం మంచి కథతో ప్రారంభమైంది కానీ సీక్వెల్ కోసం ద్వితీయభాగాన్ని సాగదీశాడు. ఫలితంగా సినిమా బాక్సాఫీస్ పరాజయం. పార్ట్-1 గురించి ఎంతో గొప్పగా చెప్పిన నిర్మాత ఇప్పుడు *కింగ్డమ్-2* తీయడానికి సాహసిస్తాడనేది సందేహమే. ఒకవేళ నిర్మాత తీయడానికి నిర్ణయించుకున్నప్పటికీ, హీరో మాత్రం మరో రెండేళ్ల పాటు అందుబాటులోకి రాని పరిస్థితి.

ఇలా చెప్పుకుంటూపోతే సీక్వెల్స్ పై ఆసక్తి తగ్గడానికి చాలా కారణాలు కనిపిస్తున్నాయి. మొన్నటికిమొన్న స్కంద సినిమా వచ్చింది. రామ్ పోతినేని హీరోగా నటించిన ఈ సినిమాకు చివర్లో సీక్వెల్ ప్రకటించాడు దర్శకుడు బోయపాటి శ్రీను. సినిమా బ్లాక్‌బస్టర్ హిట్టయితే కచ్చితంగా సీక్వెల్ వచ్చి ఉండేదేమో. కానీ అలా జరగలేదు.

మధ్యలో వచ్చిన మత్తు *వదలరా-2,* మ్యాడ్ స్క్వేర్ సినిమాలు కూడా హిట్టవ్వడంతో చిన్న సినిమాలకు కూడా సీక్వెల్స్ తీయొచ్చనే భావన చాలామందికి కలిగింది. కానీ రాబిన్‌హుడ్, రామారావు ఆన్ డ్యూటీ లాంటి సినిమాలు ఈ ఆలోచనల్ని ఆదిలోనే చంపేశాయి. రాబిన్ హుడ్, రామారావు ఆన్ డ్యూటీ సినిమాల విషయంలో కూడా ఇదే జరిగింది. నితిన్ హీరోగా నటించిన రాబిన్ హుడ్ సినిమా, ఆ హీరో కెరీర్‌లోనే అతిపెద్ద వైఫల్యాల్లో ఒకటిగా మిగిలిపోయింది. ఇక రామారావు ఆన్ డ్యూటీ సినిమా కూడా రవితేజ కెరీర్‌లోనే పెద్ద ఫ్లాపుల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది. ఈ రెండు సినిమాలకూ సీక్వెల్స్ ప్రకటించారు. కానీ అవి రావనే విషయం వాళ్లతోపాటు, ప్రేక్షకులకు కూడా తెలుసు.

పెదకాపు అనే సినిమాది మరో ప్రహసనం. ఈ సినిమాను ప్రకటించడమే రెండు భాగాలుగా ప్రకటిం చారు. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో వచ్చిన తొలి భాగం తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. పట్టుమని 3 రోజులు కూడా థియేటర్లలో నిలబడలేదు. దీంతో పార్ట్-2 ఆలోచనను పూర్తిగా విరమించుకున్నారు.



ఇలా వరుసగా వచ్చిన సినిమాలు ఫెయిల్ అవ్వడంతోపాటు, సీక్వెల్స్ రూపంలో వచ్చిన ఇంకొన్ని సినిమాలు కూడా బాక్సాఫీస్ బరిలో అపజయాలు మూట గట్టుకోవడంతో, సీక్వెల్స్ ట్రెండ్ పై ఆసక్తి తగ్గింది. ఆమధ్య *ఓదెల-2* అనే సినిమా వచ్చింది. అంతకంటే ముందు *డబుల్ ఇస్మార్ట్* అనే సినిమా వచ్చింది. ఈ రెండూ సీక్వెల్సే. కానీ రెండూ వేటికవే ఫ్లాప్ అయ్యాయి. తమన్న చేసిన *ఓదెల-2* ఏమాత్రం ఆకట్టుకోకపోగా... ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వచ్చిన *డబుల్ ఇస్మార్ట్*, పూర్తిస్థాయిలో డిజాస్టర్ అనిపించుకుంది. మోహన్‌లాల్, పృధ్వీరాజ్ సుకుమారన్ కలిసి చేసిన *లూసిఫర్-2* కూడా ఇలానే ఫెయిలైంది. సినిమాకు భారీగా ఓపెనింగ్స్ వచ్చినప్పటికీ, ఓవరాల్‌గా చూసుకుంటే, ఇది సీక్వెల్ ట్రెండ్‌ను, మొదటి భాగం ఇచ్చిన ఊపును కొనసాగించలేకపోయింది.

ఓవైపు సినిమాలు ఇలా ఫెయిల్ అవుతున్నప్పటికీ, మరోవైపు, సీక్వెల్స్ మాత్రం దండిగానే వస్తున్నాయి. వీటిలో ముఖ్యమైనది *అఖండ-2*. బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రస్తుతానికైతే మంచి అంచనాలున్నాయి. సినిమా కూడా దాదాపు రెడీ అయిపోయింది. ఇప్పటికే చిన్నపాటి టీజర్ కూడా రిలీజ్ చేశారు. అఖండ సినిమాలో పాత్రలన్నీ ఇందులో ఉంటాయని చెబుతున్న బోయపాటి, మొదటిభాగంతో పోలిస్తే, అఘోర పాత్రను పూర్తిస్థాయిలో విస్తరించానని, కాస్త భక్తిభావం కూడా ఎక్కువగానే ఉంటుందని వెల్లడించాడు. ఇది ఏ మేరకు జనాల్ని ఆకట్టుకుంటుందో చూడాలి.

ఇక మరో సీక్వెల్ *జై హనుమాన్*. ఈ సినిమా కూడా షూటింగ్ మోడ్‌లో ఉంది. బ్లాక్‌బస్టర్ హిట్టయిన హనుమాన్ సినిమాకు సీక్వెల్‌గా ఇది వస్తోంది. హనుమాన్ సినిమాలో క్లైమాక్స్‌లో హనుమంతుడ్ని చూపిస్తాడు దర్శకుడు. అక్కడ్నుంచి పూర్తిగా హను మంతుడి పాత్రతో జై హనుమాన్‌ను తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాకు భారీ గ్రాఫిక్స్ అవసరం, అందుకే సినిమా లేట్ అవుతోందంటున్నాడు దర్శకుడు ప్రశాంత్ వర్మ.

*కాంతార-2, జైలర్-2, ఖైదీ-2* సినిమాలు కూడా వస్తున్నాయి. కాంతార సినిమాకు ప్రీక్వెల్‌గా *కాంతార-2* వస్తోంది. ఇక జైలర్ సినిమాకు సీక్వెల్‌గా *జైలర్-2* తెరకెక్కుతుండగా.. మరికొన్ని రోజుల్లో *ఖైదీ-2* సెట్స్ పైకి రాబోతోంది. ఈ సినిమాలన్నీ సీక్వెల్స్ అయినప్పటికీ, అవి రిలీజ్‌కు రెడీ అయ్యే టైమ్‌కు ప్రేక్షకుల్లో ఆసక్తి ఉంటుందా ఉండదా అనేది చర్చనీయాంశంగా మారింది. *ఆదిత్య 999, జనతా గ్యారేజీ 2, లైలా 2, కేజీఎఫ్ 3* లాంటి సీక్వెల్స్ కూడా రావాల్సి ఉన్నప్పటికీ.. వీటిలో ఎన్ని కార్యరూపం దాలుస్తాయో తెలియదు. *లైలా-2* అయితే కచ్చితంగా రాదు. *జనతా గ్యారేజీ-2* వస్తుందా రాదా అనేది *దేవర-2*పై ఆధారపడి ఉంటుంది. మొత్తంగా చూసుకుంటే, ప్రేక్షకులకు సీక్వెల్స్ పై ఆసక్తి తగ్గిందనేది వాస్తవం. మరో రెండు మూడు సినిమాలు ఫెయిలైతే, ఇండస్ట్రీ కూడా సీక్వెల్స్ ట్రెండ్ నుంచి కాస్త పక్కకు తప్పుకునే అవకాశం ఉంది.

# Unveiling The Box Of Your Luxury Home

## SESHAIAH BELLAM
Realtor, DFW Area

SESHAIAH BELLAM



I am a realtor, and I work for REKonnection, LLC, Texas.
I can **assist/guide you in Buying/Selling single-family residential houses or leasing-related transactions in Texas**
(Anywhere in Texas including Dallas, Austin, and Houston areas).
I work full-time in Real estate so I can better take care of your needs on time. I can help you find your dream home or investment home. If you are a Buyer or Seller or want to invest your money in finding homes, or you would like to lease / rent your house, don't hesitate to contact me. For new homes only taking $500 and the rest will be given to the buyer.
If you have any questions, please feel free to reach out.
Thank you and you have a great day.

(602) 625-1999 | seshu.realtor@gmail.com | REKONNECTION LLC

**$500 Commission only for New Homes**